ప్రతి అక్షరం - ప్రజల కోసం
# రోమింగ్ న్యూస్
తెలుగు దినపత్రిక
యాదాద్రి భువనగిరి
పేజీలు : 8
సంపుటి : 4
సంచిక : 32
సోమవారం 11 ఆగస్టు 2025 | చీఫ్ ఎడిటర్ : గొట్టిపర్తి భాస్కర్ | HYDERABAD, KARIMNAGAR, KHAMMAM, NALGONDA, NIZAMABAD, WARANGAL, MAHABUBNAGAR.RANGAREDDY, MEDAK, ADILABAD

## రోకో భవిష్యత్‌పై నీలినీడలు

ఆ కండీషన్‌కు ఒప్పుకోకుంటే వన్డేలకూ వీడ్కోలు తప్పదా?




07



# వరద సమస్యకు శాశ్వత పరిష్కారం

### ప్రత్యేక ట్రంక్ లైన్ ఏర్పాటు.. అధికారులకు ముఖ్యమంత్రి రేవంత్ ఆదేశం

హైదరాబాద్‌లోని వరద ప్రభావిత ప్రాంతాల్లో ఆకస్మిక పర్యటన

బల్కంపేట, గంగుబాయి బస్తీ, మైత్రీవనం ప్రాంతాల్లో పరిశీలన

హడావుడి లేకుండా సాదాసీదాగా వెళ్లిన ముఖ్యమంత్రి

స్థానికుల్ని అడిగి సమస్యలు తెలుసుకుంటూ అక్కడికక్కడే ఆదేశాలు

సీఎంతో మంత్రి తుమ్మల భేటీ.. వ్యవసాయ శాఖ అంశాలపై చర్చ



**రోమింగ్ న్యూస్, హైదరాబాద్ :** రాజధాని నగరంలోని బస్తీల్లో వరద సమస్యకు శాశ్వత పరిష్కారం చూపేలా చర్యలు చేపడతామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. ప్రత్యేక ట్రంక్ లైన్ ఏర్పాటుచేసి ఈ సమస్యను పరిష్కరించాలని, అందుకు అవసరమైన ప్రణాళికలను వెంటనే సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. ఇటీవలి భారీ వర్షాలకు నగరంలోని పలు కాలనీలు, ప్రాంతాల్లోకి వరద రావడం, ఇళ్లలోకి నీరు చేరిన నేపథ్యంలో.. ఆదివారం వరద ప్రభావిత ప్రాంతాల్లో మిగతా 2 లో

# భారత్ వృద్ధి టాప్ స్పీడ్

### తదుపరి లక్ష్యం టెక్ ఆత్మనిర్భర్ భారత్



మేకిన్ ఇండియా శక్తితో ఆపరేషన్ సిందూర్ సక్సెస్

న్యూ ఇండియాకు చిహ్నంగా బెంగళూరు

నో డిఫెక్ట్..నో ఎఫెక్ట్.. మేకిన్ ఇండియా సూత్రం

పర్యావరణ హితంగా స్వదేశీ ఉత్పత్తులు

బెంగళూరులో ప్రధాని మోడీ ఉద్ఘాటన

మెట్రో ఫేజ్-3కి ప్రధానమంత్రి శంకుస్థాపన

సిద్ధరామయ్య, డీకేతో కలిసి మెట్రోలో ప్రయాణం

ప్రపంచంలోనే అతి పెద్ద మూడవ ఆర్థిక వ్యవస్థగా అవతరించడానికి భారత్ తర్వితగతిన పురోగమిస్తోందని ప్రధాని నరేంద్ర మోడీ అన్నారు. ఒక మృత ప్రాయమైన ఆర్థిక వ్యవస్థగా భారత్ ఉందంటూ అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ వ్యాఖ్యలపై ప్రధాని పరోక్షంగా స్పందించారు.

# దాయాదికి చెక్ పెట్టాం

పాకిస్తాన్ ను చిత్తు చేశాం

ఆపరేషన్ సిందూర్పై ఆర్మీ చీఫ్ వ్యాఖ్యలు

ఎందుకు ఆపారన్న విపక్షాలకు చురకలు



**రోమింగ్ న్యూస్, న్యూఢిల్లీ:** ఆపరేషన్ సిందూర్ సందర్భంగా ప్రత్యర్థి ఎత్తుకుపై ఎత్తు వేశామని, పాకిస్తాన్ను చిత్తు చేశామని ఆర్మీ చీఫ్ జనరల్ ఉపేంద్ర ద్వివేది తెలిపారు. ఇటీవల ఐఐటీ మద్రాస్లో జరిగిన ఒక కార్యక్రమంలో మాట్లాడుతూ ఆపరేషన్ సిందూర్లో మేం చదరంగం ఆడాము. ప్రత్యర్థి తర్వాత వేసే మిగతా 4 లో




03

# ఈసీఐకి వ్యతిరేకంగా 'ఓట్ చోరీ'

### వెబ్ సైట్ ఆవిష్కరించిన రాహుల్ గాంధీ

డిజిటల్ ఓటర్ల జాబితా విడుదల చేయాలని డిమాండ్

ప్రజల మద్దతు కోసం ప్రత్యేక వెబ్‌సైట్, మిస్డ్ కాల్ నంబర్ విడుదల

నేడు ఈసీఐ కార్యాలయానికి ఇండియా కూటమి ఎంపీల నిరసన ర్యాలీ

రాహుల్ ఆరోపణలు నిరాధారమైనవని కొట్టిపారేసిన ఎన్నికల సంఘం

ఇండియా కూటమి ఎంపీలకు కాంగ్రెస్ అధ్యక్షుడు ఖర్గే విందు

# తుమ్మిడిహెట్టి కట్టి తీరతాం

### త్వరలోనే పనులు ప్రారంభిస్తాం

ఇచ్ఛంపల్లి నుంచే నదుల అనుసంధానం

కేంద్రానికి ప్రతిపాదనలు చేశాం

నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్

దేవాదుల ప్రాజెక్టు పూర్తి చేస్తాం

భూసేకరణకు నిధులు ఇస్తాం: భట్టి

'జవహర్ ఎత్తిపోతల'కు శంకుస్థాపన



తమ్మిడిహెట్టి ప్రాజెక్టును కట్టి తీరుతామని నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి అన్నారు. తమ్మిడిహెట్టి కట్టి ఎల్లంపల్లి రిజర్వాయర్‌కు నీటిని మళ్లించి ఉంటే 16 లక్షల ఎకరాలకు నీరు అందేదని, కానీ గత ప్రభుత్వం ప్రణాళికలు లేకుండా మేడిగడ్డ బ్యారేజీ నిర్మించిందని విమర్శించారు.



# రాహుల్‌కు బిహార్ ఓటమి భయం

అందుకే నకిలీ ఓట్లు అంటూ ప్రచారం

కాంగ్రెస్ గెలిచిన రాష్ట్రాల్లో నకిలీ ఓట్లు లేవా

ఢిల్లీ టూర్లు ఆపి రేవంత్ హైదరాబాద్..వాసుల కష్టాలు చూడాలి: రాంచందర్‌రావు

బీజేపీలో చేరిన మాజీ ఎమ్మెల్యే గువ్వల

02

బిహార్‌లో కాంగ్రెస్ ఓడిపోతున్నట్లు తెలిసి.. ఆ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ నకిలీ ఓట్లు అంటూ ప్రచారం చేస్తున్నారని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్‌రావు మండిపడ్డారు. కాంగ్రెస్ గెలిచిన తెలంగాణ, హిమాచల్, కర్ణాటకలో నకిలీ ఓట్లు గుర్తుకు రాలేదా..? అని నిలదీశారు.

# దేశ పురోగతి కొందరికి గిట్టడం లేదు

భారత్ సూపర్ పవర్ కావడాన్ని ఎవ్వరూ ఆపలేరు

ట్రంప్పై కేంద్ర మంత్రి రాజ్నాథ్ సింగ్ పరోక్ష వ్యాఖ్యలు



03

# తెలంగాణలో 21 వరకు భారీ వర్షాలు

పలు జిల్లాలకు ఎల్లో, ఆరెంజ్ అలెర్ట్

హైదరాబాద్‌లో మోస్తరు నుంచి భారీ వర్షాలు

.. వివరాలు 2లో

# నాగార్జునసాగర్‌కు కొనసాగుతున్న ఇన్‌ఫ్లో

8 క్రస్ట్ గేట్ల ద్వారా నీటి విడుదల



.. వివరాలు 2లో

# అన్నిపార్టీల్లోనూ విభేదాలున్నాయి

## బీఆర్ఎస్ పైనే ఫోకస్ ఎందుకు?

కాంగ్రెస్కు కరప్షన్ గనిగా సింగరేణి

తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, బీఆర్ఎస్ ఎమ్మెల్సీకల్వకుంట్ల కవిత

కేటీఆర్‌కు రాఖీ కట్టకపోవడంపై నో కామెంట్

03



ప్రతి అక్షరం - ప్రజల కోసం
రోమింగ్ న్యూస్
తెలుగు దినపత్రిక
సోమవారం
11 ఆగస్టు
2025







# నాగార్జునసాగర్‌కు కొనసాగుతున్న ఇన్‌ఫ్లో

## 8 క్రస్ట్ గేట్ల ద్వారా నీటి విడుదల

నాగార్జునసాగర్: నాగార్జునసాగర్ ప్రాజెక్టుకు శ్రీశైలం ద్వారా 65,842 క్యూసెక్కుల నీరు వస్తుండడంతో ఆదివారం ఎనిమిది క్రస్ట్ గేట్లు ఎత్తి దిగువకు నీటిని విడుదల చేస్తున్నట్లు డ్యాం అధికారులు తెలిపారు. ఆదివారం సాయంత్రం ఏడు గంటల సమయానికి ప్రాజెక్టు గరిష్ఠ నీటిమట్టం 590 అడుగులకు గాను 590 అడుగు లుగా 312 టీఎంసీల సామర్థ్యం ఉంది. ఇదే సమయంలో కుడి కాలువకు 6,465 క్యూసెక్కుల నీరు ఎడమ కాలువకు 7,518 క్యూసెక్కుల నీరు విడుదల చేస్తుండగా ఎస్ఎల్బీసీ ద్వారా 1800 క్యూసెక్కులు ఎమ్మార్పీ ఎల్ఎల్సీ ద్వారా 300 క్యూసెక్కులు ప్రధాన జల విద్యుత్ కేంద్రం ద్వారా 64,800 క్యూసెక్కుల నీటిని వదులుతున్నారు. మొత్తం అవుట్ ఫ్లో 1,10,277 క్యూసెక్కులు ఉండగా ఇన్లో 65,842 క్యూసెక్కులుగా ఉంది. ఇన్లో మరింత పెరిగే అవకాశం ఉందని అధికారులు అంచనా వేస్తున్నారు. ఆదివారం సెలవు దినం కావడంతో క్రస్ట్ గేట్ల ద్వారా నీటి విడుదల దృశ్యాన్ని తిలకించేందుకు పర్యాటకులు దూర ప్రాంతాల నుంచి తరలివచ్చారు. క్రస్ట్ గేట్ల ద్వారా నీటి విడుదల దృశ్యంతో పాటు బుద్ధవనం ఎత్తిపోతల తదితర ప్రాంతాలను పర్యా టకులు సందర్శించారు.

# తెలంగాణలో 21 వరకు భారీ వర్షాలు

## పలు జిల్లాలకు ఎల్లో, ఆరెంజ్ అలెర్ట్

## హైదరాబాద్‌లో మోస్తరు నుంచి భారీ వర్షాలు

**హైదరాబాద్, ఆగస్టు 10 :** తెలంగాణలోని కొన్ని జిల్లాల్లో ఈనెల 21 వరకు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. రాబోయే రెండు వారాల పాటు ముసురు పట్టి, వాతావరణం పూర్తిగా చల్లబడి, జల్లులు, అప్పుడప్పుడు భారీ వర్షాలు పడతాయని పేర్కొంది. సోమ, మంగళవారాల్లో ఆదిలాబాద్, ఆసిఫాబాద్, సిద్దిపేట, యాదాద్రి భువనగిరి, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున ఎల్లో అలెర్ట్ జారీ చేసింది. అదేవిధంగా, ఈనెల 13 నుంచి 16 వరకు పలు జిల్లాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురుస్తాయని హెచ్చరించింది. ఈ నాలుగు రోజులకు గాను రాష్ట్రవ్యాప్తంగా ఆరెంజ్ అలెర్ట్ జారీ చేసింది. ఇక, హైదరాబాద్‌లో రాబోయే 48 గంటల పాటు ఆకాశం మేఘావృతమై ఉంటుందని, మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ కేంద్రం తెలిపింది. మరోవైపు, ఈనెల 13 నాటికి వాయువ్య, పశ్చిమ మధ్య బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడే అవకాశం ఉందని కూడా వెల్లడించింది.

# అడిగినంత డబ్బిచ్చి నన్ను పెళ్లి చేసుకో

## ప్రియుడి వేధింపులతో యువతి ఆత్మహత్య

**మంచిర్యాల :** ప్రేమించానన్నాడు.. జీవితాంతం ఆనందంగా చూసుకుంటానని మాటిచ్చాడు. అతడిని నమ్మి పెళ్లి చేసుకోమని కోరగా తనకు డబ్బు కావాలన్నాడు. లేదంటే తనతో సన్నిహితంగా ఉన్న ఫొటోలను బయటపెడతానంటూ బెదిరించాడు. దీంతో భయపడిన యువతి ఉరేసుకొని ఆత్మహత్య చేసుకుంది. మంచిర్యాలకు చెందిన ఓ యువతి(23) అదే ఊరిలో డిగ్రీ చదువుకునే రోజుల్లో తన కళాశాలకే చెందిన రంగుల శ్రీకాంత్ అనే యువకుడు ప్రేమించుకున్నారు. ఈక్రమంలో యువతి పెళ్లి ప్రస్తావన తీసుకురాగా ఇద్దరి కులాలు వేరు కావడంతో పెళ్లికి ఇంట్లో ఒప్పుకోరని చెప్పాడు. కొద్ది రోజుల తర్వాత ఫోన్ చేసి కట్నకానుకలు ఇస్తే ఇంట్లో వారు పెళ్లికి ఒప్పుకుంటారంటూ చెప్పుకొచ్చాడు. శ్రీకాంత్‌తో పాటు అతని తల్లి రాజేశ్వరి, తండ్రి కిష్టయ్య, సోదరుడు రమేశ్ యువతితో మాట్లాడి డబ్బులు ఇస్తేనే వివాహం జరుగుతుందని, అలాకాకుండా వేరొకరిని పెళ్లి చేసుకుంటే, తమ వద్ద ఉన్న ఫొటోలు బయటపెడతామంటూ ఫోన్ ద్వారా బెదిరింపులకు పాల్పడ్డారు. దీంతో మనస్తాపానికి గురైన యువతి ఆదివారం ఇంట్లో ఉరేసుకొని ఆత్మహత్యకు పాల్పడింది. ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

# రాహుల్ ఆశయం మేరకు భవిష్యత్తులో బీసీ సీఎం

## బీసీ రిజర్వేషన్లపై కిషన్‌రెడ్డి తికమక: మహేశ్ గౌడ్

**హైదరాబాద్, ఆగస్టు 10 :** దక్షిణాది రాష్ట్రాలన్నింటిలో బీసీ నాయకులు ముఖ్యమంత్రులు అయ్యారని.. కానీ తెలుగు రాష్ట్రాల్లో మాత్రం ఇప్పటివరకు ఒక్క బీసీ కూడా సీఎం కాలేదని టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ అన్నారు. సామాజిక న్యాయం కోసం పోరాడుతున్న రాహుల్ గాంధీ ఆశయాల మేరకు భవిష్యత్తులో కాంగ్రెస్ నుంచి బీసీలు సీఎం అవుతారని చెప్పారు. ఆదివారం హైదరాబాద్‌లోని రవీంద్రభారతిలో సర్దార్ పాపన్న మహారాజ్ ధర్మ పాలన సంస్థ, జై గౌడ్ ఉద్యమం జాతీయ కమిటీ సంయుక్త ఆధ్వర్యంలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ మహారాజ్ 375వ జయంతి జాతీయ వారోత్సవాలు జరిగాయి. దీనికి ముఖ్య అతిథిగా మహేశ్ గౌడ్ హాజరై మాట్లాడారు. 42 శాతం బీసీ రిజర్వేషన్లకు అసెంబ్లీలో మద్దతు తెలిపిన బీజేపీ నేతలు.. ఢిల్లీలో మాత్రం ముఖం చాటేశారని విమర్శించారు. బీసీ రిజర్వేషన్లపై కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి తికమక పెట్టే విధంగా వ్యాఖ్యలు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్లు సాధించి తీరుతామని స్పష్టం చేశారు. కూకట్‌పల్లి కల్తీ కల్లు ఘటన దురదృష్టకరమన్నారు. హైదరాబాద్‌లో కల్లు కాంపౌండ్లపై జరుగుతున్న అసత్య ప్రచారాలను నమ్మొద్దని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. కల్లు కాంపౌండ్లకు సంబంధించి తాటి చెట్ల పెంపకాన్ని ప్రోత్సహించాల్సిన అవసరముందని చెప్పారు.

# వరద సమస్యకు శాశ్వత పరిష్కారం

మొదటి పేజీ తరువాయి



సీఎం రేవంత్‌రెడ్డి ఆకస్మికంగా పర్యటించారు. అమీర్‌పేట ప్రాంతంలోని మైత్రీవనం, గంగుబాయి బస్తీ, బౌద్ధనగర్, బల్కంపేటలోని బస్తీలను పట్టణాభివృద్ధి శాఖ కార్యదర్శి ఇలంబర్తి, హైడ్రా కమిషనర్ రంగనాథ్‌తో కలిసి పరిశీలించారు. ఆయా ప్రాంతాల్లో ముంపు సమస్య ఎన్నేళ్లుగా ఉంది, స్థానికులు ఎదుర్కొంటున్న సమస్యలు ఏమిటనేది నేరుగా బస్తీవాసులను ఆరా తీశారు. కాగా, బల్కంపేట నుంచి వచ్చే వరద నీటి ప్రవాహానికి అడ్డుగా కొన్ని ఇళ్లను నిర్మించడం వల్ల సమస్య వస్తోందని అధికారులు సీఎం వివరించారు. ఎస్ఆర్‌నగర్ నుంచి బౌద్ధనగర్ వరకు ఉన్న డ్రైనేజీ కాలువను చూసి సీఎం ఆశ్చర్యం వ్యక్తం చేశారు కాలనీ రోడ్డు కంటే డ్రైనేజీ కాలువ ఎక్కువ ఎత్తులో ఉండటంతో ఇరుకుగా మారి వరద తీవ్రత పెరుగుతోందని గమనించి.. వెంటనే తగిన చర్యలు చేపట్టాలని ఆదేశించారు.

గంగుబాయి బస్తీ కుంట ప్రాంతాన్ని సందర్శించిన సీఎం.. అక్కడి నాలా, డ్రైనేజీ వ్యవస్థలను పరిశీలించారు. ఇళ్లలోకి నీరు రాకుండా రెండు వైపులా గోడలాంటి నిర్మాణం ఏర్పాటు చేయడం వల్ల మధ్యలో నుంచి వరద నీరు వేగంగా రావడాన్ని గమనించారు. అక్కడి కుంటను కొంతమంది పూడ్చివేసి ఓ హాస్పిటల్ పార్కింగ్‌కు వినియోగిస్తున్నారని స్థానికులు సీఎంకు ఫిర్యాదు చేశారు. ఈ కారణంగానే వరదనీరు వెనక్కి వస్తూ బస్తీ మునిగిందని అధికారులు తెలిపారు. దీంతో పూర్వాపరాలను పరిశీలించి చర్యలు చేపట్టాలని హైడ్రా కమిషనర్‌కు ముఖ్యమంత్రి సూచించారు. అనంతరం మైత్రీవనం వద్ద పరిస్థితిని పరిశీలించారు. ప్యాచ్‌వర్క్ చేయడం వల్ల సమస్య పరిష్కారం కాదని, శాశ్వత పరిష్కారం కింద మొత్తం రీ డిజైన్ చేసి నీరు బయటకు వెళ్లటానికి ఏర్పాటు చేయాలని హైడ్రా కమిషనర్‌తో అన్నారు. బౌద్ధనగర్‌లో పర్యటిస్తున్న సమయంలో అక్కడ కనిపించిన జశ్వంత్ అనే బాలుడిని సీఎం పిలిచారు. కాలనీలో వరద పరిస్థితిపై అతణ్ని అడిగి ఆరా తీశారు. బాలుడి వివరాలు అడగ్గా.. తాను ఏడో తరగతి చదువుతున్నానని, ఇంట్లోకి వరదనీరు రావడంతో పుస్తకాలు తడిసిపోయాయని చెప్పాడు. దీంతో భవిష్యత్తులో ఇలాంటి పరిస్థితి రాకుండా చర్యలు చేపడతామని సీఎం హామీ ఇచ్చారు. కొంతమంది బస్తీవాసులు తమ సమస్యలను విన్నవించగా శాశ్వత పరిష్కారం చూపుతామన్నారు. ఈ సందర్భంగా ఓ మహిళ సీఎం రేవంత్‌కు రాఖీ కట్టారు. పర్యటనలో పలువురు జీహెచ్ఎంసీ కార్మికులతో ముఖ్యమంత్రి మాట్లాడారు.

### హడావుడి లేకుండా సీఎం పర్యటన

సీఎం రేవంత్‌రెడ్డి అమీర్‌పేటలోని బస్తీల్లో ఎలాంటి హడావుడి, ముందస్తు సమాచారం కూడా లేకుండానే పర్యటించారు. పోలీసులు భారీ బందోబస్తు కూడా ఏర్పాటు చేయలేదు. సీఎం వెంట మంత్రులు, ఎమ్మెల్యేలు, రాజకీయ నేతలు ఎవరూ లేరు. స్థానిక బీజేపీ కార్పొరేటర్ కేతినేని సరళ ఒక్కరే సీఎం వెంట ఉండి సమస్యలను వివరించారు.

### సీఎం రేవంత్‌తో మంత్రి తుమ్మల భేటీ

ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో ఆదివారం వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరావు జూబ్లీహిల్స్‌లోని సీఎం నివాసంలో భేటీ అయ్యారు. వ్యవసాయశాఖకు సంబంధించిన అంశాలు, శాఖ పురోగతి, సంక్షేమ పథకాలతోపాటు శాఖాపరమైన సమస్యలను కూడా సీఎం రేవంత్‌రెడ్డి దృష్టికి తుమ్మల తీసుకెళ్లారు. వ్యవసాయ శాఖపై ప్రత్యేకంగా సమీక్ష నిర్వహించి అన్ని అంశాలపై సమగ్రంగా చర్చిద్దామని ముఖ్యమంత్రి చెప్పినట్లు సమాచారం. సిద్దిపేటలో పామాయిల్ పరిశ్రమ నిర్మాణం పూర్తయిన నేపథ్యంలో ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా హాజరు కావాలని, అనువైన తేదీని ఇవ్వాలని సీఎంను మంత్రి తుమ్మల కోరారు. దీంతోఈ నెలాఖరులో ప్రారంభోత్సవం చేద్దామని సీఎం హామీ ఇచ్చినట్లు తెలిసింది. సిద్దిపేటలో రిఫైన్డ్ ఆయిల్ యూనిట్ ఏర్పాటు అంశంపైనా చర్చ జరిగింది. ఇక ఉమ్మడి కరీంనగర్ జిల్లాకు ఇన్‌చార్జి మంత్రిగా వ్యవహరిస్తున్న తుమ్మల ఆ జిల్లాకు సంబంధించిన అంశాలను కూడా సీఎం దృష్టికి తీసుకెళ్లినట్లు సమాచారం.

# అవసరమైన ప్రతిచోటా కొత్త రోడ్లు

## వర్షపు నీరు నిలవకుండా జాగ్రత్తలు: పొన్నం ప్రభాకర్

## నగర ప్రజలను పట్టి పీడిస్తున్న సమస్యలు: కిషన్‌రెడ్డి

## ముషీరాబాద్‌లో 1.60 కోట్లతో సీసీ రోడ్డు పనులు

**ముషీరాబాద్, ఆగస్టు 10 :** గ్రేటర్ హైదరాబాద్ నగరంలో అవసరమైన ప్రతి చోటా ఆధునిక రోడ్లు వేస్తున్నామని నగర ఇన్‌చార్జి మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. వర్షాల వల్ల దెబ్బతిన్న రోడ్లను ఆధునికీకరించేందుకు యుద్ధ ప్రాతిపదికన చర్యలు చేపడుతున్నామని తెలిపారు. ముషీరాబాద్ నియోజకవర్గ పరిధిలోని సాగర్‌లాల్ ఆస్పత్రి చౌరస్తా నుంచి దాయారం మార్కెట్ వరకు రూ.కోటి 60 లక్షలతో చేపట్టిన సీసీ రోడ్డు నిర్మాణ పనులను ఆదివారం కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి, ఎంపీలు అనిల్‌కుమార్ యాదవ్, కె.లక్ష్మణ్, ఎమ్మెల్యే ముఠా గోపాల్‌తో కలిసి మంత్రి పొన్నం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రోడ్లపై



వర్షపునీరు నిలవకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నామని, వరద నీటి నాలాల వల్ల ఇబ్బందులు తలెత్తకుండా అభివృద్ధి పనులు చేపడుతున్నామని తెలిపారు. రోడ్ల నిర్మాణ పనుల్లో జాప్యం జరగకుండా అధికారు లు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి మాట్లాడుతూ.. హైదరాబాద్ నగరం చాలా పెద్దదని, అభివృద్ధి పనులకు నిధు ల లేమి వల్ల అనేక సమస్యలు ప్రజలను పట్టి పీడిస్తున్నాయన్నారు. అధికారులు దృష్టి సారించి అధిక నిధులు కేటాయించాలని కోరారు.

# రాహుల్‌కు బిహార్ ఓటమి భయం

## అందుకే నకిలీ ఓట్లు అంటూ ప్రచారం కాంగ్రెస్ గెలిచిన రాష్ట్రాల్లో నకిలీ ఓట్లు లేవా

## ఢిల్లీ టూర్లు ఆపి రేవంత్ హైదరాబాద్..వాసుల కష్టాలు చూడాలి: రాంచందర్‌రావు

## బీజేపీలో చేరిన మాజీ ఎమ్మెల్యే గువ్వల

హైదరాబాద్ : బిహార్‌లో కాంగ్రెస్ ఓడిపోతున్నట్లు తెలిసి.. ఆ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ నకిలీ ఓట్లు అంటూ ప్రచారం చేస్తున్నారని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్‌రావు మండిపడ్డారు. కాంగ్రెస్ గెలిచిన తెలంగాణ, హిమాచల్, కర్ణాటకలో నకిలీ ఓట్లు గుర్తుకు రాలేదా..? అని నిలదీశారు. రాహుల్ వైఖరి చూస్తుంటే దొంగలు పడిన ఆర్నెళ్లకు కుక్కలు మొరిగినట్లు ఉందని విమర్శించారు. అచ్చంపేట మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు ఆదివారం బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో ఆ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా రాంచందర్‌రావు మాట్లాడారు. రాహుల్‌గాంధీ ఫేక్(నకిలీ) ఇండియన్ అని, నకిలీ ఇండియన్.. నకిలీ ఓట్ల గురించి మాట్లాడవద్దని అన్నారు. రాహుల్ నేతృత్వంలో కాంగ్రెస్ ఎప్పుడూ ఒంటరిగా గెలవలేదని.. అందుకే భాగస్వామ్య పక్షాలతో కలిసి ఎన్నికలకు వెళుతున్నారని ఎద్దేవా చేశారు. భారీ వర్షాలతో హైదరాబాద్ వాసులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని.. రేవంత్ ఢిల్లీ టూర్ల బదులు కనీసం కొన్ని రోజులైనా ఇక్కడ ఉండి ప్రజల కష్టాలను చూడాలని కోరారు. మునిసిపల్ శాఖ ఆయన వద్దే ఉందని, రేవంత్ ఢిల్లీ వెళుతుంటే ఇక్కడ ఎవరూ



పట్టించుకోవడం లేదని అన్నారు. బీజేపీకి సున్నా సీట్లు వస్తాయంటూ బీఆర్ఎస్ ఎగతాళి చేసేదని, మొన్నటి ఎంపీ ఎన్నికల్లో ఆ పార్టీకే సున్నా సీట్లు వచ్చాయని ఎద్దేవా చేశారు. బీజేపీ 36 శాతం ఓట్లతో 8 ఎంపీ సీట్లు గెలుచుకుందని, ఎమ్మెల్సీ ఎన్నికల్లో కూడా కాంగ్రెస్ సిటింగ్ స్థానాన్ని గెలుచుకుందని గుర్తుచేశారు. తాను పార్టీ రాష్ట్ర అధ్యక్షుడయ్యాక నెల రోజుల్లో 16 జిల్లాల్లో పర్యటించానని తెలిపారు. ఈ నెల 18 తర్వాత రెండో విడత జిల్లాల పర్యటన ఉంటుందని చెప్పారు. హైకోర్టు ఆదేశాల దృష్ట్యా త్వరలోనే స్థానిక సంస్థల ఎన్నికలు జరిగే అవకాశం ఉందని రాంచందర్‌రావు అన్నారు. ఈ ఎన్నికల్లో ఎక్కువ శాతం సీట్లు బీజేపీ గెలుచుకుంటుందని ధీమా వ్యక్తం చేశారు.

### ఎవరి వల్ల రాష్ట్రమొచ్చిందో చర్చకు సిద్ధం: బాలరాజు

ప్రొఫెసర్ జయశంకర్‌ను చూసే తాను టీడీపీ, కాంగ్రెసలను కాదని టీఆర్ఎసలో చేరానని గువ్వల బాలరాజు అన్నారు. తెలంగాణ ఎవరి వల్ల వచ్చిందో చర్చకు సిద్ధమని ప్రకటించారు. తన అహంకారం వల్లే గత ఎన్నికల్లో ఓడిపోయానంటూ బీఆర్ఎస్ నేతలు విమర్శలు చేశారని.. అలాగైతే, కేసీఆర్ ఎందుకు ఓడిపోయారని ప్రశ్నించారు. టీఆర్ఎసలో ఉన్నప్పుడు దళితుల అంశాలపై మాత్రమే మాట్లాడే అవకాశం ఇచ్చేవారని చెప్పారు. తన సతీమణిపై సోషల్ మీడియాలో పెడుతున్న పోస్టులు ఆపకపోతే తగిన బుద్ధి చెబుతామని బీఆర్ఎసను హెచ్చరించారు. ఎమ్మెల్యేనో, ఎంపీనో కావాలన్న ఆకాంక్ష లేదని బాలరాజు తెలిపారు.

ప్రతి అక్షరం - ప్రజల కోసం
రోమింగ్ న్యూస్
తెలుగు దినపత్రిక
సోమవారం
11 ఆగస్టు
2025



# తుమ్మిడిహెట్టి కట్టి తీరతాం

**త్వరలోనే పనులు ప్రారంభిస్తాం**
**ఇచ్చంపల్లి నుంచే నదుల అనుసంధానం**
**కేంద్రానికి ప్రతిపాదనలు చేశాం**
**నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్**
**దేవాదుల ప్రాజెక్టు పూర్తి చేస్తాం**
**భూసేకరణకు నిధులు ఇస్తాం: భట్టి**
**'జవహర్ ఎత్తిపోతల'కు శంకుస్థాపన**



**వరంగల్, ఆగస్టు 10 :** తమ్మిడిహెట్టి ప్రాజెక్టును కట్టి తీరుతామని నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి అన్నారు. తమ్మిడిహెట్టి కట్టి ఎల్లంపల్లి రిజర్వాయర్‌కు నీటిని మళ్లించి ఉంటే 16 లక్షల ఎకరాలకు నీరు అందేదని, కానీ గత ప్రభుత్వం ప్రణాళికలు లేకుండా మేడిగడ్డ బ్యారేజీ నిర్మించిందని విమర్శించారు. గత ప్రభుత్వం కాళేశ్వరం ప్రాజెక్టుపై చేసిన అప్పులకు రానున్న రోజుల్లో రూ.40 వేల కోట్ల అసలు, రూ.26 వేల కోట్ల వడ్డీ చెల్లించాల్సి ఉందన్నారు. జాతీయ ఆనకట్టల భద్రతా సంస్థ (ఎన్‌డీఎసఏ) నివేదికను బట్టి మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీలు పనికిరావని స్పష్టం చేశారు. ఆదివారం ములుగు జిల్లా కన్నాయిగూడెంలో గోదావరిపై నిర్మించిన సమ్మక్క-సారక్క బ్యారేజీని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కతో కలిసి పరిశీలించారు. అనంతరం దేవాదుల ప్రాజెక్టు వద్ద అధికారులతో సమీక్ష నిర్వహించారు. అలాగే ఖమ్మం జిల్లాలో జవహర్ ఎత్తిపోతల పథకం శంకుస్థాపన సందర్భంగా కూడా మాట్లాడారు. ఇచ్చంపల్లి వద్ద 200 టీఎంసీల నీటి లభ్యత ఉందని, ఇక్కడే గోదావరి, కావేరి నదు ల అనుసంధానానికి ప్రాజెక్టు నిర్మించాలని కేంద్రానికి ప్రతిపాదన చేశానని పేర్కొన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై జస్టిస్ ఘోష్ ఇచ్చిన నివేదికను అపహా స్యం చేసేలా బీఆర్ఎస్ నేతలు మాట్లాడటం హేయమని విమర్శించారు. కాళేశ్వరంపై జస్టిస్ ఘోష్ రిపోర్టు జడ్జి తీర్పులాంటిదన్నారు. గత ప్రభుత్వం ఇరిగేషన్ కోసం 2 లక్షల కోట్ల అప్పులు చేసిందని, వాటికి ఏటా రూ.16 వేల కోట్ల అసలు, వడ్డీ చెల్లిస్తున్నామని చెప్పారు. నీటి పారుదల శాఖకు కేటాయించిన రూ.23 వేల కోట్లలో 70్ల వాటికే పోతున్నాయన్నారు. సమ్మక్క బ్యారేజీపై ఛత్తీసగఢ్ ప్రభుత్వం అభ్యంతరాలు వ్యక్తం చేస్తోందన్నారు. ఎంత నష్టం జరిగినా తెలంగాణ ప్రభుత్వం భరిస్తుందని ఛత్తీసగడ్‌కు తెలిపామని, త్వరలోనే ఈ సమస్య పరిష్కారమవుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

**దేవాదులను పూర్తి చేస్తాం: భట్టి విక్రమార్క**

బనకచర్లను ఎట్టి పరిస్థితుల్లో ఒప్పుకునేది లేదని డిప్యూటీ సీఎం భట్టివిక్రమార్క స్పష్టం చేశారు. సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి ఉత్తమ్ నిటారుగా నిలబడ్డారు కాబట్టే ఏపీ చేపట్టిన బనకచర్ల, రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ ఆగాయన్నారు. రాష్ట్ర విభజన అనంతరం కేసీఆర్ ముఖ్యమంత్రి, కేంద్రంలో మోదీ ప్రధాని అయిన తర్వాత అమాయకులైన గిరిజనులకు సంబంధించిన 2 లక్షల ఎకరాలను ఆర్డినెన్స్ ఇచ్చి పోలవరం కట్టుకోవడానికి ధారాదత్తం చేశారన్నారు. దేవాదుల ప్రాజెక్టును పూర్తి చేసేందుకు తమ ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టిందని చెప్పారు. దేవాదులకు ఎలాంటి ఆర్థిక ఇబ్బందులు లేవని, పనులు వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. 33 వేల ఎకరాలకు నీరందించేందుకు రూ.630 కోట్లతో చేపట్టిన జవహర్ ఎత్తిపోతల పథకానికి భట్టి శంకుస్థాపన చేశారు. ఈ సభలో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ ఎర్రుపాలెం మండలం మొలుగుమాడులో పైలట్ ప్రాజెక్టు మాదిరిగానే రాబోయే రోజుల్లో రాష్ట్రవ్యాప్తంగా భూ సమస్యలు పరిష్కరిస్తామని తెలిపారు. ఆర్థికంగా ఇబ్బందులు ఉన్నప్పటికీ ఇందిరమ్మ ఇళ్లు, సన్న బియ్యం వంటి పథకాలు అమలు చేస్తున్నామని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి పేర్కొన్నారు. బీఆర్ఎస్ హయాంలో రూ.లక్షల కోట్లు ఖర్చు పెట్టి కట్టిన కాళేశ్వరం కూలిపోయిందని, అలా కాకుండా తక్కువ వ్యయంతో 30 వేల ఎకరాలకు నీరిచ్చేలా జవహర్ ఎత్తిపోతల పథకం రూపొందించామని మంత్రి వాకటి శ్రీహరి అన్నారు. మంత్రి సీతక్క, పలువురు ఎంపీలు, ఎమ్మెల్యేలు ఈ కార్యక్రమాల్లో పాల్గొన్నారు.

# అన్నిపార్టీల్లోనూ విభేదాలున్నాయి

**బీఆర్ఎస్ పైనే ఫోకస్ ఎందుకు?**
**కాంగ్రెస్కు కరప్షన్ గనిగా సింగరేణి**
**కార్మికుల సమస్యల పరిష్కారానికి హెచ్ఎంఎస్తో కలిసి పనిచేస్తాం**
**తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత**
**కేటీఆర్‌కు రాఖీ కట్టకపోవడంపై నో కామెంట్**



'అన్ని పార్టీల్లోనూ ఏదో ఒక వివాదం నడుస్తు న్నది. సీఎం రేవంత్రెడ్డి ఏదైనా మాట్లాడితే.. అర గంటలోనే రాజగోపాల్ రెడ్డి ఖండిస్తారు. బండి సంజయ్కు డైరెక్ట్ గా ఈటల వార్నింగ్ ఇస్తారు. అన్ని పార్టీల్లో ఏదో ఒకటి జరుగుతూనే ఉంది. బీఆర్ఎస్పైనే స్పెషల్ ఫోకస్ ఎందుకు? దీనిపై ప్రత్యేక దృష్టి పెట్టాల్సిన అవసరం లేదు' అని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత అన్నారు. ఆదివారం బంజారాహిల్స్ లోని తెలంగాణ జాగృతి కార్యాల యంలో హెచ్ఎంఎస్ ప్రధాన కార్యదర్శి రియాజ్ అహ్మద్, ఎమ్మెల్సీ కవిత మధ్య కీలక చర్చలు జరిగాయి. ఈ సందర్భంగా కవిత మాట్లాడుతూ. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత సింగరేణి కరప్షన్ గనిగా మారిందని ఆరోపించారు. కార్మికు లకు భరోసా ఇవ్వడానికి త్వరలో సింగరేణి యాత్ర చేపడుతామని ప్రకటించారు. సింగరేణి ఉద్యోగు లకు ఆదాయపు పన్ను రద్దు చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్మికుల సంక్షేమమే ప్రధాన ఎజెండాగా హెచ్ఎంఎస్‌ఈ కలిసి సింగరేణి జాగృతి పనిచేస్తుందని కవిత ప్రక టించారు. ఈ ఏడాది దసరా బోనస్ గా కార్మికులకు లాభాల్లో 37 శాతం వాటా ఇవ్వాలని డిమాండ్ చేశారు. కాగా, టీబీజీకేఎస్ కు తాను గౌరవ అధ్య క్షురాలిగా ఉన్నానని, క్షేత్రస్థాయిలో ప్రభుత్వానికి వ్యతిరేకంగా పనిచేస్తున్న ప్రతీ ఒక్కరు కలిసి పనిచే యాల్సిందేనని వివరించారు. కాగా.. రాఖీ పండుగ సందర్భంగా కేటీఆర్కు రాఖీ కట్టకపోవడాన్ని ప్రశ్నించిన మీడియాకు సమాధానం ఇవ్వకుండా దాటవేశారు. ఉ మ్మడి ఖమ్మం జిల్లాకు చెందిన తెలంగాణ ఉద్యమ నాయకురాలు, బీఆర్ఎస్ నేత నాగమణి మృతికి కవిత సంతాపం వ్యక్తం చేశారు. ఆమె కుటుంబ సభ్యులకు సానుభూతి తెలియజే శారు. నాగమణి మరణం బీఆర్ఎస్ కు తీరని లోటని పేర్కొన్నారు.

# హైవేపై వాహనాల రద్దీ

**చౌటుప్పల్‌లో జాతీయ రహదారిపై బారులు**
**దుద్దెడ టోల్‌ప్లాజా వద్ద అదే పరిస్థితి..**



**చౌటుప్పల్ :** యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్‌లోని హైదరాబాద్-విజయవాడ 65వ నంబరు జాతీయ రహదారిపై ఆదివారం వాహనాల రద్దీ కొనసాగింది. శనివారం రాఖీ పండుగ, ఆదివారం పెళ్లిళ్లు, ఇతర శు భకార్యాలు ఉండడంతో పట్టణం కిటకిటలాడింది. హైవేపై ఇరు వైపులా వాహనాలు బారులు తీరగా, సర్వీస్ రోడ్లతోపాటు భువనగిరి, మునుగోడు వెళ్లే రహదారులు బైకులు, పాదచారులతో నిండిపోయాయి. హైవేపై జంక్షన్ల వద్ద దాటాలంటే 10-15 నిమిషాలు ఎదురుచూడాల్సి వచ్చింది. రాఖీ పండుగకు వెళ్లిన హైదరాబాదీలు ఆదివారం సాయంత్రం నుంచి తిరుగు పయనమయ్యారు. ఇక ఆర్టీసీ బస్సులూ ప్రయాణికులతో కిక్కిరిసిపోయాయి. ఈ క్రమంలోనే హైవేపై ట్రాఫిక్ జామ్ కాకుండా పోలీసులు చర్యలు చేపట్టారు. ఇటు సిద్దిపేట జిల్లా కొండపాక మండలం దుద్దెడ టోల్‌ప్లాజా వద్ద కూడా వాహనాల రద్దీ కొనసాగింది. రాఖీతో పాటు వరుస సెలవులు రావడంతో సొంతూళ్లకు వెళ్లిన వారంతా తిరిగి హైదరాబాద్ బాట పట్టారు. దీంతో సుమారు 2 కిలోమీటర్ల మేర వాహనాలు బారులు తీరాయి.

# సృష్టిలోకి ఈడీ ప్రవేశం

**80 మంది చిన్నారుల విక్రయం**
**నమ్రత 25 కోట్లు కొల్లగొట్టినట్లు హైదరాబాద్ పోలీసుల దర్యాప్తులో నిర్ధారణ**
**వివరాల కోసం సిటీ పోలీసులకు ఈడీ లేఖ?!**




**హైదరాబాద్ :** సృష్టి ఫర్టిలిటీ సెంటర్ కేసు దర్యాప్తులోకి కేంద్ర దర్యాప్తు సంస్థ 'ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ)' రంగ ప్రవేశం చేసినట్లు తెలుస్తోంది. ఈ కేసులో డాక్టర్ నమ్రత సుమారు 80 మంది చిన్నారులను విక్రయించడంతో రూ.25 కోట్లు చేతులు మారినట్లు తేలింది. దీంతో ఇప్పటి వరకూ ఈ కేసు దర్యాప్తు వివరాలను తమకివ్వాలని హైదరాబాద్ నగర పోలీసులకు ఈడీ లేఖ రాసినట్లు సమాచారం. సిటీ పోలీసుల విచారణ నివేదికలో పూర్వాపరాలు పరిశీలించి దర్యాప్తుపై నిర్ణయం తీసుకోనున్నట్లు విశ్వసనీయంగా తెలిసింది. 'సృష్టి ఫర్టిలిటీ సెంటర్' పేరుతో డాక్టర్ నమ్రత చేపట్టిన అక్రమాల దందాపై సికింద్రాబాద్- గోపాలపురం పోలీసులు ముమ్మర దర్యాప్తు చేస్తు న్న సంగతి తెలిసిందే. ఆమెకు అంతర్ రాష్ట్ర చైల్డ్ మాఫియా ముఠాలతో లింకులుండటంతోపాటు రూ.లక్షల్లో అక్రమ ఆర్థిక లావాదేవీలు జరిగినట్లు తేలింది. డాక్టర్ నమ్రతతోపాటు తెలుగు రాష్ట్రాల్లోని ఐదుగురు డాక్టర్లు, టెక్నీషియన్లు, ఇతర ఏజెంట్లు, చిన్నారులను విక్రయించిన దళారులు సహా 30 మంది నిందితులను పోలీసులు అరెస్టు చేశారు. నమ్రత, ఆమె కొడుకు జయంత్ కృష్ణతోపాటు సృష్టి క్లినిక్ పేరుతో గల బ్యాంకు ఖాతాలను స్తంభింపజేశారు. ఆయా ఖాతాల్లో రూ.కోట్లలో డబ్బు ఉన్నట్లు పోలీసులు గుర్తించారని సమాచారం. అలా అక్రమంగా కొల్లగొట్టిన సొమ్ముతో 2 తెలుగు రాష్ట్రాల్లో స్థలాలు, ప్లాట్లు, ఫామ్ హౌస్‌లు కొనుగోలు చేసిన నమ్రత.. విదేశాల్లోనూ పెట్టుబడులు పెట్టినట్లు దర్యాప్తులో తేలిన నేపథ్యంలోనే ఈడీ రంగ ప్రవేశం చేసినట్లు తెలియవచ్చింది. పిల్లల్లేని దంపతులను సరగసీకి ఒప్పించి.. మరో మహిళ గర్భంలో మీ బిడ్డను పెంచుతున్నామని డాక్టర్ నమ్రత నమ్మించే వారు. డెలివరీ సమయం వచ్చేనాటికి ఇతర ప్రాంతాల నుంచి కొనుగోలు చేసిన చిన్నారులను.. సరగసీ ద్వారా పుట్టిన శిశువని సదరు దంపతుల చేతిలో పెట్టేవారు. అలా చికిత్స మొదలైనప్పటి నుంచి బిడ్డ పుట్టే వరకూ ఆ దంపతుల నుంచి రూ.30-40 లక్షలు వసూలు చేసేవారు.

# పురిటినొప్పులతో బాధపడుతున్న భార్యను రెండు కిలోమీటర్లు మోసుకెళ్లిన భర్త

**రోడ్డుపై బురదతో వారి తండాకు చేరని 108 వాహనం**
**మార్గమధ్యలోనే ప్రసవం.. తల్లి, బిడ్డ క్షేమం**



**నాగల్‌గిద్ద, ఆగస్టు 10 :** భార్య పురిటినొప్పులతో బాధపడుతుం డటం.. రోడ్డుపై బురదతో తండాకు 108 వాహనం రాలేని పరిస్థితి ఏర్పడటంతో ఆమె భర్త ఆమెను రెండు కిలోమీటర్లు మోసుకెళ్లాడు. ఈ ఘటన ఆదివారం సంగారెడ్డి జిల్లా నాగల్‌గిద్ద మండలం శాంతినగర్‌తండా పంచాయతీ పరిధిలోని మున్యానాయక్‌తండాలో జరిగింది. తండాకు చెందిన కౌసల్యబాయి (26) నిండు గర్భిణి.. ఆదివారం ఆమెకు పురిటినొప్పులు రావడంతో కుటుంబసభ్యులు 108 అంబులెన్స్‌కు సమాచారం అందించారు. అంబులెన్స్ వెంటనే బయలుదేరినప్పటికీ ఇటీవల కురిసిన వర్షాలకు రోడ్డు బురదమయంగా మారడంతో వారి తండాకు రెండు కిలోమీటర్ల దూరంలోనే ఆగిపోయింది. భార్యకు పురిటినొప్పులు ఎక్కువ కావడంతో భర్త వాసుదేవ్ ఆమెను అంబులెన్స్ వద్దకు మోసుకెళ్లేందుకు నిర్ణయించుకొని బయలుదేరాడు. అయితే ఆమెకు పురిటినొప్పులు ఎక్కువై మార్గమధ్యలోనే ఆడపిల్లకు జన్మనిచ్చింది. ఆమె వద్దకు నడుచుకుంటూ చేరుకున్న 108 సిబ్బంది ఆమెను చేతులపై తీసుకెళ్లి వాహనంలోకి ఎక్కించి, కర్సగుత్తిలోని ప్రభుత్వ ఆసత్రికి తరలించారు. తల్లి, బిడ్డను పరీక్షించిన వైద్యులు వారు క్షేమంగా ఉన్నారని తెలిపారు. కాగా, అధికారులు, నేతలు ఇప్పటికైనా స్పందించి రోడ్డుసౌకర్యం కల్పించాలని తండా వాసులు కోరారు.

# పాపన్న గౌడ్‌ను స్ఫూర్తిగా తీసుకోవాలి

**హైదరాబాద్, ఆగస్టు 10 :** సర్వాయి పాపన్న గౌడ్‌ను స్ఫూర్తిగా తీసుకుని ముందుకు పోవాలని మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ పిలుపునిచ్చారు. పాపన్న రాజ్యాధికారాన్ని స్థాపించి చరిత్రలో నిలిచారంటే ఆనాటి సామాజిక వర్గాలను కలుపుకొనిపోయి నాయకత్వం వహించినందునే అని పేర్కొన్నారు. ఆదివారం రవీంద్రభారతిలో సర్దార్ పాపన్న మహరాజ్ ధర్మ పాలన సంస్థ(ఎసపీడీపీవో), జై గౌడ్ ఉద్యమం జాతీయ కమిటీ సంయుక్త ఆధ్వర్యంలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ మహరాజ్ 375వ జయంతి జాతీయ వారోత్సవాలు జరిగాయి. ఈ కార్యక్రమంలో మంత్రి పొన్నం మాట్లాడుతూ.. ఈ ఒక్క సంవత్సరంలోనే 40 లక్షల ఈత మొక్కలు నాటిస్తున్నామని, పాపన్న గౌడ్ వారసులుగా గౌడ వృత్తిని రక్షించుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.




# వికలాంగుల సంక్షేమమే లక్ష్యం



**హైదరాబాద్, ఆగస్టు 10:** వికలాంగుల సంక్షేవ-ంమే తమ ప్రభుత్వ లక్ష్యం అని, వారి కుటుంబాలలో ఆనందం చూడటమే తమ ఆశయం అని మంత్రి అడ్లూరి లక్ష్మణ్ తెలిపారు. వికలాంగుల ఉద్యోగుల బదిలీల్లో రిజర్వేషన్లు కల్పిస్తూ ప్రభుత్వం జారీ చేసిన జీవో 34 పట్ల హర్షం వ్యక్తం చేస్తూ వికలాంగుల ఉద్యోగ సంఘాల నేతలు ఆదివారం మంత్రి అడ్లూరితో పాటు వికలాంగుల కార్పొరేషన్ చైర్మన్ ముత్తినేని వీరయ్యను కలిసి ఘనంగా సన్మానించారు. అనంతరం మంత్రి కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో 'డిఫరెంట్లీ ఏబుల్డ్ అసోసియేషన్ ఆఫ్ తెలంగాణ' ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో మంత్రి మాట్లాడుతూ.. వికలాంగుల స్వయం సమృద్ధి కోసం ప్రభుత్వం వేల సంఖ్యలో స్వయం సహాయక సంఘాలను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు.

ప్రతి అక్షరం - ప్రజల కోసం
రోమింగ్ న్యూస్
తెలుగు దినపత్రిక
సోమవారం
11 ఆగస్టు
2025





# భారత్ వృద్ధి టాప్ స్పీడ్

**తదుపరి లక్ష్యం టెక్ ఆత్మనిర్భర్ భారత్**
**మేకిన్ ఇండియా శక్తితో ఆపరేషన్ సిందూర్ సక్సెస్**
**న్యూ ఇండియాకు చిహ్నంగా బెంగళూరు**
**నో డిఫెక్ట్..నో ఎఫెక్ట్..**
**మేకిన్ ఇండియా సూత్రం**
**పర్యావరణ హితంగా స్వదేశీ ఉత్పత్తులు**
**బెంగళూరులో ప్రధాని మోదీ ఉద్ఘాటన**
**మెట్రో ఫేజ్-3కి ప్రధానమంత్రి శంకుస్థాపన**
**సిద్ధరామయ్య, డీకేతో కలిసి మెట్రోలో ప్రయాణం**





బెంగళూరు: ప్రపం చంలోనే అతి పెద్ద మూడవ ఆర్థిక వ్యవస్థగా అవతరించడానికి భారత్ తర్విత గతిన పురోగమిస్తోందని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. ఒక మృత ప్రాయమైన ఆర్థిక వ్యవస్థగా భారత్ ఉందంటూ అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ వ్యాఖ్యలపై ప్రధాని పరోక్షంగా స్పందించారు. ఆదివారమిక్కడ పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్న అనంతరం ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ప్రసంగిస్తూ ప్రపంచంలో వేగవంతంగా వృద్ధి చెందుతున్న కీలకమైన ఆర్థిక వ్యవస్థగా భారత్ ఉంది. గడచిన 11 సంవత్సరాల్లో మన ఆర్థిక ఆర్థిక వ్యవస్థ ప్రపంచంలో 10వ స్థానం నుంచి 5వ స్థానానికి చేరుకుంది. మనం మూడవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరిం చడానికి అత్యంత వేగంగా ముందుకు సాగుతున్నాం. ఈ వేగం మనకు సంస్కరణ, పనితీరు, పరివర్తనల స్ఫూర్తి నుంచి లభించింది. మనం ఈ వేగాన్ని స్పష్టమైన ఉద్దేశం, నిజాయతీతో కూడుకున్న ప్రయత్నాలతో సంతరించుకు న్నాం అని తెలిపారు. భారత్ ఎగుమతులపై అమెరికా సుంకాలను పెంచిన నేపథ్యంలో వాటి గురించి మాట్లాడుతూ 2014కు ముందు భారత్ ఎగుమతుల విలువ 468 బిలియన్ డాలర్లుగా ఉండేది. ప్రస్తుతం వాటి విలువ 824 బిలియన్ డాలర్లకు చేరుకుంది. గతంలో మనం మొబైల్ ఫోన్లను దిగుమతి చేసుకునే వారం. ప్రస్తుతం ప్రపంచంలో టాప్ ఫైవ్ మొబైల్ ఫోన్ల ఎగుమతి దారుల్లో ఒకరిగా నిలిచాం. ఈ విషయంలో బెంగళూరు ఒక కీలకమై న పాత్రను పోషించి ంది. 2014కు ముందు మన ఎలక్ట్రానిక్స్ ఎగుమతుల విలు వ దాదాపు 6 బిలియన్ డాలర్లుగా ఉండేది. ప్రస్తు తం అది దాదాపు 38 బిలియన్ డాలర్ల కు చేరుకుం ది అని %లి2:25 ఖఎ, 11/8/2025రి ఎఱఅఅబ%: ప్రధాని తెలిపా రు. 2014లో మెట్రో రైళ్లు కేవలం ఐదు నగరాలకు మాత్రమే పరిమితమై ఉండేవి. నేడు అవి 24 నగరాల్లో 1,000 కి.మీ.లకు పైగా నెట్వర్కు విస్తరిం చాయి అని మోడీ తెలిపారు. గడచిన 11 ఏళ్లలో వేర్వేరు రవాణా మార్గాల్లో సాధించిన ప్రగతిని వివరిస్తున్న ట్టుగా మాట్లాడుతూ 2014కు ముందు దేశంలో దాదాపు 20వేల కి.మీ.ల రైలు మార్గం విద్యుదీకరణకు నోచుకుంది. గడచిన 11 ఏళ్లలో మేం 40వేల కి.మీ.లకు పైగా రైలు మార్గాన్ని విద్యుదీ కరిం చాం. భారత్లో 2014వరకు కేవలం 74 విమానాశ్ర యాలు మాత్రమే ఉండే వి. ప్రస్తుతం వాటి సంఖ్య 160కు పైగా ఉంది. జలమార్గాలకు సంబం ధించిన గణాంకాలు కూడా ధృతం గాఉన్నా యి. 2014లో కేవలం మూడు జాతీయ జలమా ర్గాల్లోమాత్రమే కార్యక లాపాలు సాగుతు న్నాయి. ప్రస్తుతం జలమా ర్గాల సంఖ్య 30కి చేరుకుంది వివరించారు.

**మెట్రో మూడో దశకు శంకుస్థాపన**

15,610 కోట్లతో నిర్మించ తలపె ట్టిన బెంగళూరు మెట్రో మూడవ దశ ప్రాజెక్టుకు ప్రధాని శంకుస్థాపన చేశారు. 44 కి.మీ.ల మేర నిర్మితమయ్యే ఈ ప్రాజెక్టు 31 ఎలివేటెడ్ స్టేషన్లను కలుపుతుంది. మూడు వందే భారత్ రైళ్లకు పచ్చజెం డాబెంగళూరులో మూడు వందేభారత్ రైళ్లకు ప్రధాని పచ్చజెండా చూపారు. అవి బెంగళూరు-బెలగావి, అమృత్ సర్-శ్రీ మాతా వైష్ణోదేవీ కాత్రా, నాగపూర్(అజ్ని)- పూనే మధ్య రాకపోకలు సాగిస్తాయి.

**బెంగళూరు మెట్రో ఎల్లో లైన్ ఆరంభం**

బెంగళూరు మెట్రో రెండవ దశలో దాదాపు 7,160 కోట్ల తో ఆర్వి రోడ్డు, బొమ్మసంద్ర మధ్య ఎల్లో లైన్ మార్గాన్ని ప్రధాని మోడీ ప్రారంభిం చారు. 19 కి.మీ.ల మేర ఉన్న ఈ మార్గం 16 స్టేషన్లను కలుపుతుం ది. ఎల్లో లైన్ ఆరంభంతో బెంగళూరులో మెట్రో రైలు నెట్వర్క్ 96 కి.మీ.లకు విస రించింది.కర్నాటక ఫ్రీ బస్సుపై సీఎం, డిప్యూటీ సీఎంతో మోడీ జోకు లుమెట్రో ఎల్లో లైన్ ను ప్రారంభించిన సందర్భంగా కర్నాటకలో మహిళల కోసం అమలవుతున్న ఉచిత బస్సు ప్రయాణం పథకంపై ప్రధాని మోడీ వేసిన జోకులు అక్కడ నవ్వులు పూయించాయి. ఆర్వి రోడ్డు నుంచి కోనప్పన అగ్రహా ర(ఇన్ఫోసిస్ ఫౌండేషన్ మెట్రోస్టేషన్) వరకు ముఖ్యమంత్రి సిద్ధరామయ్య, ఉపముఖ్యమంత్రి డీకే శివకుమార్తో కలిసి ప్రధాని మోడీ మెట్రో రైలులో ప్రయాణించారు. ఈ సందర్భంగా ఒక మహిళా ప్రయాణికురాలిని మీరు మెట్రోలో ప్రయాణించడానికి ఇష్టపడతారా? లేక బస్సులో ప్రయాణించడానికి ఇష్టపడతారా? అని ప్రశ్నించారు. అందుకు తాను మెట్రోవైపే మొగ్గుచూపుతానని ఆమె బదులివ్వ డంతో సిద్ధరామయ్య వైపు తిరిగిన ప్రధాని చూడండి.. మీరు మహిళలకు ఉచితంగా బస్సులను సమకూరుస్తున్న ప్పటికీ వారు మెట్రో వైపే మొగ్గుచూపుతున్నారు అని నవ్వుతూ అన్నారు. దాంతో ముఖ్యమంత్రి, ఉపముఖ్య మంత్రితో పాటుగా ఎదురు సీట్లలో కూర్చొని ఉన్న బీజేపీ ఎంపీలు పెద్దగా నవ్వారు.

# ఈసీఐకి వ్యతిరేకంగా 'ఓట్ చోరీ'

## వెబ్ సైట్ ఆవిష్కరించిన రాహుల్ గాంధీ

**డిజిటల్ ఓటర్ల జాబితా విడుదల చేయాలని డిమాండ్**
**ప్రజల మద్దతు కోసం ప్రత్యేక వెబ్‌సైట్, మిస్డ్ కాల్ నంబర్ విడుదల**
**నేడు ఈసీఐ కార్యాలయానికి ఇండియా కూటమి ఎంపీల నిరసన ర్యాలీ**
**రాహుల్ ఆరోపణలు నిరాధారమైనవని కొట్టిపారేసిన ఎన్నికల సంఘం**
**ఇండియా కూటమి ఎంపీలకు కాంగ్రెస్ అధ్యక్షుడు ఖర్గే విందు**



**న్యూఢిల్లీ:** లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ, కేంద్ర ఎన్నికల సంఘం (ఈసీఐ) లక్ష్యంగా తన విమర్శల దాడిని మరింత తీవ్రతరం చేశారు. డిజిటల్ ఓటర్ల జాబితాను విడుదల చేయాలన్న తన డిమాండ్‌కు ప్రజల మద్దతు కూడగట్టేందుకు 'ఓట్ చోరీ' పేరుతో నేడు ఒక వెబ్‌సైట్‌ను ప్రారంభించారు. దేశంలో ఓట్ల దొంగతనం జరుగుతోందని, దానిని అడ్డుకోవడానికి ప్రతి ఒక్కరూ మద్దతివ్వాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ ప్రచారానికి సంబంధించి రాహుల్ గాంధీ 'ఎక్స్' వేదికగా ఒక వీడియోను పంచుకున్నారు. "వోట్ చోరీని బహిర్గతం చేయడం చాలా కీలకం" అని ఆయన పేర్కొన్నారు. "దేశంలో జరుగుతున్న ఓట్ల దొంగతనాన్ని ఆపేందుకు ప్రారంభించిన ఈ ప్రచారానికి మనస్ఫూర్తిగా మద్దతివ్వండి. ఇది ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం చేస్తున్న పోరాటం" అని ఆయన అన్నారు. స్వేచ్ఛాయుతమైన, నిష్పక్షపాతమైన ఎన్నికలకు స్వచ్ఛమైన ఓటర్ల జాబితా అత్యంత ఆవశ్యకమని ఆయన అభిప్రాయపడ్డారు. ప్రజలు, పార్టీలు ఓటర్ల జాబితాను తనిఖీ చేసేందుకు వీలుగా ఈసీఐ పారదర్శకంగా వ్యవహరించి డిజిటల్ ఓటర్ల జాబితాను విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ ప్రచారానికి మద్దతుగా votechori.in వెబ్‌సైట్‌ను సందర్శించాలని లేదా 9650003420 నంబర్‌కు మిస్డ్ కాల్ ఇవ్వాలని ఆయన కోరారు. గత 10 ఏళ్ల ఎలక్ట్రానిక్ ఓటర్ల జాబితాను, వాటికి సంబంధించిన వీడియో రికార్డింగ్‌లను అందించాలని ఆగస్టు 8న బెంగళూరులో జరిగిన ఒక కార్యక్రమంలో రాహుల్ గాంధీ ఈసీఐని డిమాండ్ చేసిన విషయం తెలిసిందే. అలా చేయడంలో విఫలమైతే, ఎన్నికల మోసాన్ని ఈసీఐ కప్పిపుచ్చినట్లే అవుతుందని, అది నేరంతో సమానమని ఆయన హెచ్చరించారు. అయితే, రాహుల్ గాంధీ చేసిన ఆరోపణలను ఎన్నికల సంఘం "ఆధారరహితమైనవి"గా కొట్టిపారేసింది. ఎన్నికలను నిష్పక్షపాతంగా, పారదర్శకంగా నిర్వహించడానికి కట్టుబడి ఉన్నామని ఈసీఐ స్పష్టం చేసింది. ఈ నేపథ్యంలో, రేపు సోమవారం నాడు పార్లమెంట్ కాంప్లెక్స్ నుంచి ఢిల్లీలోని ఎన్నికల సంఘం కార్యాలయం వరకు ఇండియా కూటమి ఎంపీలతో కలిసి నిరసన ర్యాలీ నిర్వహించడానికి రాహుల్ గాంధీ సిద్ధమవుతున్నారు. ఈసీఐ అధికారులతో సమావేశం కోసం కూటమి నేతలు ఇప్పటికే సమయం కోరినట్లు సమాచారం. అదే రోజు రాత్రి కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ఇండియా కూటమి ఎంపీలకు విందు ఇవ్వనున్నారు. బీహార్‌లో ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ, ఎన్నికల్లో అవకతవకలు జరిగాయన్న ఆరోపణలపై ఐక్యంగా పోరాడేందుకు విపక్షాలు తమ ప్రయత్నాలను ముమ్మరం చేస్తున్నాయి.

# గురుగ్రామ్ భూముల కేసులో రాబర్ట్ వాద్రాకు చిక్కులు

**వాద్రాకు 7 ఏళ్ల కఠిన కారాగార శిక్ష విధించాలని కోరిన ఈడీ**
**రూ. 38 కోట్ల విలువైన 43 ఆస్తులను జప్తు చేయాలని అభ్యర్థన**
**మనీలాండరింగ్ కేసులో ఢిల్లీ కోర్టులో ఈడీ చార్జిషీట్ దాఖలు**
**వాద్రాకు నోటీసులు జారీ చేసిన ప్రత్యేక పీఎంఎల్ఏ కోర్టు**
**ఆగస్టు 28న ఈడీ ఫిర్యాదుపై విచారణ చేపట్టనున్న కోర్టు**



కాంగ్రెస్ నాయకురాలు ప్రియాంక గాంధీ భర్త, వ్యాపారవేత్త రాబర్ట్ వాద్రాకు ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) రూపంలో భారీ ఎదురుదెబ్బ తగిలింది. 2008 నాటి గురుగ్రామ్ భూముల కుంభకోణానికి సంబంధించిన మనీలాండరింగ్ కేసులో వాద్రాకు గరిష్ఠంగా ఏడేళ్ల కఠిన కారాగార శిక్ష విధించాలని కోరుతూ ఈడీ ఢిల్లీలోని ప్రత్యేక పీఎంఎల్ఏ కోర్టులో చార్జిషీట్ దాఖలు చేసింది. దీంతోపాటు, ఈ కేసులో అక్రమంగా సంపాదించిన రూ. 38.69 కోట్ల విలువైన 43 స్థిరాస్తులను ప్రభుత్వపరం చేయాలని కూడా కోరింది. ఈడీ దాఖలు చేసిన ప్రాసిక్యూషన్ కంప్లైంట్‌ను పరిశీలించిన ప్రత్యేక కోర్టు, వాద్రాకు నోటీసులు జారీ చేసింది. ఈ ఫిర్యాదును విచారణకు స్వీకరించే అంశంపై నిర్ణయం తీసుకునేందుకు కేసును ఆగస్టు 28వ తేదీకి వాయిదా వేసింది. గురుగ్రామ్‌లోని భూమి అమ్మకానికి సంబంధించి తప్పుడు వివరాలతో దస్తావేజులు సృష్టించారని ఈడీ తన చార్జిషీట్‌లో ప్రధానంగా ఆరోపించింది. భూమి విలువను ఉద్దేశపూర్వకంగా తక్కువ చేసి చూపారని, దీనివల్ల హర్యానా ప్రభుత్వానికి స్టాంప్ డ్యూటీ రూపంలో రూ. 44 లక్షల నష్టం వాటిల్లిందని పేర్కొంది. అమ్మకం దస్తావేజులో భూమి విలువను రూ. 7.50 కోట్లుగా చూపినప్పటికీ, వాస్తవానికి అంతకంటే ఎక్కువ మొత్తం చేతులు మారినట్లు ఈడీ తెలిపింది. ఈ లావాదేవీల ద్వారా రాబర్ట్ వాద్రా రూ. 58 కోట్ల వరకు అక్రమంగా ఆర్జించారని, ఇది మనీలాండరింగ్ ద్వారా వచ్చిన సొమ్ము అని ఈడీ ఆరోపించింది. ఈ కేసులో ఢిల్లీ, హర్యానా, పంజాబ్, ఉత్తరప్రదేశ్, గుజరాత్, రాజస్థాన్‌లలో మనీలాండరింగ్ జరిగినట్లు దర్యాప్తులో గుర్తించామని వెల్లడించింది. కేసులోని నిందితులు, వారికి సంబంధించిన కంపెనీల కార్యాలయాలు, బ్యాంకు ఖాతాలు ఎక్కువగా ఢిల్లీలోనే ఉన్నందున, ఇక్కడి ప్రత్యేక కోర్టులో కేసు దాఖలు చేసినట్లు ఈడీ స్పష్టం చేసింది. ఈ కేసులో వాద్రా, ఇతర నిందితులకు మనీలాండరింగ్ నిరోధక చట్టం (పీఎంఎల్ఏ) సెక్షన్ 4 కింద గరిష్ఠ శిక్ష విధించడంతో పాటు, ఐపీసీ సెక్షన్ 423 (మోసపూరిత దస్తావేజుల సృష్టి) కింద కూడా క్రిమినల్ చర్యలు తీసుకోవాలని ఈడీ కోర్టును అభ్యర్థించింది.

# దాయాదికి చెక్ పెట్టాం


మొదటి పేజీ తరువాయి



ఎత్తు ఏమిటో, మనం వేయాల్సిన ఎత్తు ఏమిటో మాకు తెలియదు. దీన్నే వ్యూహాత్మక ఎత్తుగడలతో కూడిన గ్రే జోన్ అంటారు. ఈ జోన్లో సంప్రదాయ ఆపరేషన్లను చేపట్టం. చదరంగంలో పావులను కదిపినట్టుగా ఎత్తుగడలు వేస్తాం. అతడు (శత్రువు) కూడా పావులను కదుపుతాడు. ఒకానొక సందర్భంలో వారికి చెక్మేట్ పెడతాం. కొన్ని సందర్భాల్లో మన పావులను పణంగా పెట్టి మరీ శత్రువు పావులను చంపడానికి దూక ఎడుగా వెళతాం. అదే జీవితమంటే అని అన్నారు. ఆపరేషన్ సిందూర్ తామేమీ నష్టపోలేదంటూ పాకిస్తాన్ అదే పనిగా చేస్తున్న ప్రకటనలను పరోక్షంగా ప్ర స్తావిస్తున్నట్టుగా జనరల్ ద్వివేది మాట్లాడుతూ ఎవరైనా పాక్ జాతీయుడ్ని మీరు ఓడిపోయారా? లేక గెలిచారా? అని మీరు అడిగిన పక్షంలో మా చీఫ్ ఫీల్డ్ మార్షల్గా పదోన్నతిని పొందారు. మేం గెలిచాం కాబట్టే ఆయనకు పదోన్నతి దక్కింది అని అంటాడు అని తెలిపారు. ఆపరేషన్ సిందూర్ పూర్వాపరాలను గురించి మాట్లాడుతూ ఏప్రిల్ 22న పహల్గామ్లో జరిగింది యావత్ దేశాన్ని దిగ్భ్రాంతికి గురిచేసింది. మరుసటి రోజు అంటే 23న మేమంతా సమావేశమయ్యాం. ఇక ఏ మాత్రం ఉపేక్షించేది లేదు అంటూ ఆర్ఎం (రక్షణ మంత్రి రాజ్నాథ్ సింగ్) మాతో అనడం అదే తొలిసారి. ఏదోకటి చేయాలనే సంగతి త్రివిధదళాధిపతులకు స్పష్టమైంది. ఏం చెయ్యాల్సింది మీరే నిర్ణయించండి అంటూ మాకు పూర్తి స్వేచ్ఛను ఇచ్చారు. ఈ రకమైన ఆత్మవిశ్వాసాన్ని, రాజకీయ దిశానిర్దేశకత్వాన్ని, రాజకీయ స్పష్టతను మేం తొలిసారిగా చూశాం. అది మాలో ఆత్మసైర్యాన్ని ఇనుమడింపజేసింది. అది రంగంలోకి దిగి వారి వివేచనకు తగ్గట్టుగా వ్యవహరించడంలో మన ఆర్మీ-కమాండర్-ఇన్-చీఫ్ కు ఎంతగానో సాయపడింది అని ఆర్మీ చీఫ్ ఉపేంద్ర ద్వివేది వివరించారు.ఆపరేషన్ ప్రణాళిక, కార్యచరణను వెల్లడిస్తున్నట్టుగా మాట్లాడుతూ ఏప్రిల్ 25న మేం నార్తర్న్ కమాండ్ను సందర్శించాం. అక్కడి నుంచే తీవ్రవాద శిబిరాలను ధ్వంసం చేసేందుకు, టెర్రరిస్టులను మట్టుపెట్టేందుకు వ్యూహరచన చేశాం. దాన్ని ఆచరణలో పెట్టాం. ఏప్రిల్ 29న తొలిసారిగా ప్రధానమంత్రిని కలుసుకున్నాం. ఇక్కడ ఆపరేషన్ సిందూర్ అనే ఒక చిన్నపేరు యావత్ జాతిని ఎలా ఏకం చేసిందనేది చాలా ముఖ్యం. అదే యావత్ జాతిని ఉద్రేకపరిచింది. అందుకనే ఎందుకు ఆపేశారంటూ (ఆపరేషన్ సిందూర్) యావత్ జాతి (పరోక్షంగా ప్రతిపక్షాలను ప్రస్తావిస్తూ) ప్రశ్నించింది. ఆ ప్రశ్నకు తగిన సమాధానం వచ్చింది అని ద్వివేది తెలిపారు.

# దేశ పురోగతి కొందరికి గిట్టడం లేదు

**ట్రంప్పై కేంద్ర మంత్రి రాజ్నాథ్ సింగ్ పరోక్ష వ్యాఖ్యలు**



భోపాల్: భారత్ పురోగతిని చూసి కొందరు జీర్ణించుకోలేకపోతున్నారని కేంద్ర రక్షణ మంత్రి రాజ్నాథ్ సింగ్ అన్నారు. ఇటీవల భారత్పై సుంకాలు వేసిన అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ పై పరోక్షంగా వ్యాఖ్యలు చేశారు. మధ్యప్రదేశ్లోని ఉమరియాలో బ్రహ్మ గ్రీన్ఫీల్డ్ రైలు తయారీ కేంద్రానికి ఆదివారం శంకుస్థాపన చేసిన అనంత రం మాట్లాడుతూ భారత్ పురోగతిని చూసి కొందరు అసూయ చెందుతున్నారు. (ట్రంప్ అంటున్నట్టు గా) అందరికీ బాస్ ను నేనైనప్పుడు త్వరితగతిన భారత్ ఎలా పురోగమిస్తోంది? వారు(భారత్) ఇతర దేశాలకు ఎగుమతులు చేస్తున్నప్పుడు మేడిన్ఇండియా ఉత్పత్తులు మరింత ఖరీదైనవిగా చేసేందుకు ప్రస్తుతం ప్రయత్నాలు చేస్తున్నాం అని అన్నారు. అయితే భారత్ పురోగతిలో వేగాన్ని చూస్తుంటే ఏ అంతర్జాతీయ శక్తి కూడా మనం సూపర్ పవర్ గా అవతరించడాన్ని అడ్డుకోలేదు అని మంత్రి ధీమాగా చెప్పారు. భారత్ సాధికారతకు, ఆత్మ విశ్వాసానికి చిహ్నంగా ఆపరేషన్ సిందూర్ నిలిచిందని తెలిపారు. దేశీయ సామర్థ్యంతో శత్రువులను ఓడించే సామర్థ్యాన్ని భారత్ సంతరించుకుందనే సంగతిని ఆపరేషన్ సిందూర్ నిరూపించిందని తెలిపారు. పహల్గా మ్లో అమాయక పౌరులను పొట్టనపెట్టుకున్న ఉగ్రదాడికి ఈ ఆపరేషన్ తగిన సమాధానం ఇచ్చిందని అన్నారు. దేశసమగ్రత, సార్వభౌమత్వంపై ఎలాంటి దాడిని ఇకపై ఏ మాత్రం సహించేది లేదనే స్పష్టమైన సందేశాన్ని ఇచ్చా మని తెలిపారు. మనం ఎవ్వర్నీ రెచ్చగొట్టం. కానీ మనల్ని ఎవరైనా రెచ్చగొడితే అలాంటివాళ్లను వదిలిపెట్టం అని అన్నారు. రక్షణ రంగంలో ఆత్మనిర్భర్ (సాధికారత) సాధిస్తామనే ప్రతిన పూనిన కారణంగానే భారత్ నేడు ఈ స్థాయికి చేరుకుందని తెలిపారు. తనకు అవసరమైన రక్షణ సామాగ్రిని మాత్రమే కాకుండా మిత్రదేశాల భద్రతా అవసరాలకు తగ్గట్టుగా ఆయుధాలను భారత్ సొంతంగా తయారుచేస్తోందని తెలిపారు. రక్షణ రంగంలో మన ఉత్పాదకత, ఎగుమతులు అనూహ్యంగా వృద్ధి చెంది రికార్డు స్థాయికి చేరుకున్నాయి. ఇది నవభారతానికి సరికొత్త రక్షణ రంగం అని పేర్కొన్నారు. 2024-25 ఆర్థిక సంవత్సరానికి రక్షణ రంగంలో ఉత్పాదకత విలువ రూ.1.51 లక్షల కోట్లకు, రక్షణ రంగ ఎగుమతులు రికార్డు స్థాయిలో రూ.23,622 కోట్లకు చేరుకున్నాయని తెలిపారు. గడచిన దశాబ్దకాలంలో దేశం ఆర్థికాభివృద్ధిని, ఆర్థికంగా స్వావలంబన ను చవిచూసిం దని చెప్పారు. భారత్ ఆర్థిక వ్యవస్థ దాదాపు 6.5 శాతం రేటుతో వృద్ధి చెందుతోందని తెలిపారు. ప్రపంచంలో మూడవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా భారత్ అవతరిస్తుందని చెప్పారు.. ఆర్థిక వ్యవస్థను మరింత వేగంగా ముందుకు తీసుకొని వెళ్లడంలో డబుల్ ఇంజిన్ సర్కారు తన వంతు ప్రయ త్నాలు చేస్తోందని తెలిపారు. 2017 నాటికి వికసిత్ భారత్ లక్ష్యాన్ని చేరుకుంటామనే ధీమాను మంత్రి వ్యక్తం చేశారు

ప్రతి అక్షరం - ప్రజల కోసం
రోమింగ్ న్యూస్
తెలుగు దినపత్రిక
సోమవారం
11 ఆగస్టు
2025




# ఆనాడు సాయం.. నేడు ప్రయోగం..

**అమెరికా శాటిలైట్‌తో ఇస్రో సరికొత్త చరిత్ర**

**6,500 కేజీల కమ్యూనికేషన్ శాటిలైట్ ప్రయోగానికి ఏర్పాట్లు పూర్తి**

**రాబోయే రెండు నెలల్లోనే ప్రయోగం ఉంటుందని ఇస్రో ఛైర్మన్ వెల్లడి**



ఒకప్పుడు అమెరికా నుంచి రాకెట్ తీసుకున్న భారత్.. నేడు ఆ దేశ శాటిలైట్‌నే ప్రయోగిస్తోంది ఇటీవలే నీసార్ మిషన్‌ను విజయవంతంగా పూర్తి చేసిన భారత అంతరిక్ష సంస్థ ఇప్పటికే 34 దేశాలకు చెందిన 433 శాటిలైట్లను ప్రయోగించిన ఇస్రో ఒకప్పుడు చిన్న రాకెట్ కోసం అగ్రరాజ్యం అమెరికా వైపు చూసిన భారత్, ఇప్పుడు అదే అమెరికాకు చెందిన భారీ ఉపగ్రహాన్ని తన సొంత గడ్డపై నుంచి నింగిలోకి పంపే స్థాయికి ఎదిగింది. భారత అంతరిక్ష పరిశోధన సంస్థ (ఇస్రో) త్వరలో ఈ చరిత్రాత్మక ప్రయోగానికి సిద్ధమవుతోంది. ఇటీవల నాసా-ఇస్రో సంయుక్త 'నైసర్' మిషన్‌ను విజయవంతం చేసిన ఉత్సాహంతో, మరో కీలక ఘట్టానికి నాంది పలుకుతోంది. చెన్నైలో జరిగిన ఓ కార్యక్రమంలో ఇస్రో ఛైర్మన్ వి. నారాయణన్ ఈ విషయాన్ని అధికారికంగా ప్రకటించారు. రాబోయే రెండు నెలల్లో అమెరికాకు చెందిన 6,500 కిలోల బరువైన కమ్యూనికేషన్ శాటిలైట్‌ను భారత రాకెట్ ద్వారా ప్రయోగించనున్నట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన గతాన్ని గుర్తుచేసుకుంటూ, భారత అంతరిక్ష ప్రస్థానంలోని అద్భుతమైన పురోగతిని వివరించారు. "ఆరు దశాబ్దాల క్రితం అమెరికా నుంచి మనం ఓ చిన్న రాకెట్‌ను అందుకున్నాం. కానీ ఇప్పుడు, అదే అమెరికా తయారు చేసిన భారీ ఉపగ్రహాన్ని మన రాకెట్ తో, మన భూభాగం నుంచి ప్రయోగించబోతున్నాం. ఇది ఎంతటి అద్భుతమైన ప్రగతి?" అని ఆయన వ్యాఖ్యానించారు. 1963లో ఇస్రో ప్రస్థానం ప్రారంభమైనప్పుడు, అభివృద్ధి చెందిన దేశాల కన్నా భారత్ సాంకేతికంగా వెనుకబడి ఉండేది. ఆ ఏడాది నవంబర్ 21న అమెరికా అందించిన చిన్న రాకెట్ ప్రయోగంతోనే భారత అంతరిక్ష కార్యక్రమానికి బీజం పడింది. ఆ తర్వాత 1975లో కూడా అమెరికా శాటిలైట్ డేటా సహాయంతోనే ఇస్రో దేశంలోని 2,400 గ్రామాల్లో టెలివిజన్ల ద్వారా 'మాస్ కమ్యూనికేషన్' ప్రయోగాన్ని విజయవంతం చేసింది. ఇటీవల జూలై 30న ఇస్రో, నాసా సంయుక్తంగా రూపొందించిన నైసర్ (నాసా-ఇస్రో సింథటిక్ అపెర్చర్ రాడార్) ఉపగ్రహాన్ని జీఎస్-ఎల్‌వి-ఎఫ్16 రాకెట్ ద్వారా విజయవంతంగా ప్రయోగించిన విషయం తెలిసిందే. ఈ మిషన్ కచ్చితత్వంపై నాసా శాస్త్రవేత్తలు సైతం ఇస్రో పనితీరును ప్రశంసించారు. "ఈ విజయంతో మనం అభివృద్ధి చెందిన దేశాల సరసన నిలిచాం" అని నారాయణన్ పేర్కొన్నారు. ఒకప్పుడు శాటిలైట్ టెక్నాలజీ లేని స్థాయి నుంచి, గడిచిన 50 ఏళ్లలో ఇస్రో అప్రతిహత ప్రగతిని సాధించింది. ఇప్పటివరకు 34 దేశాలకు చెందిన 433 ఉపగ్రహాలను తన సొంత రాకెట్ల ద్వారా విజయవంతంగా ప్రయోగించి, ప్రపంచ అంతరిక్ష వాణిజ్యంలో తనకంటూ ఓ ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకుంది.

# మారుతి కార్ల భద్రతపై కీలక ముందడుగు..

**స్టాండర్డ్‌గా అధునాతన ఫీచర్లు**

**మారుతి కార్లలో భారీగా పెరిగిన భద్రతా ఫీచర్లు**

**14 మోడళ్లలో స్టాండర్డ్‌గా ఆరు ఎయిర్‌బ్యాగ్‌లు**

**కొత్త డిజైర్‌కు భారత్ ఎన్‌క్యాప్‌లో 5 స్టార్ రేటింగ్**

**బాలెనోకు 4 స్టార్ సేఫ్టీ రేటింగ్ లభ్యం**

**నెక్సా, అరీనా లైనప్‌లలో అధునాతన భద్రతా ప్రమాణాలు**

**భద్రతే తమ తొలి ప్రాధాన్యమని కంపెనీ వెల్లడి**

భారతదేశపు అతిపెద్ద కార్ల తయారీ సంస్థ మారుతి సుజుకి, ప్రయాణికుల భద్రత విషయంలో ఒక కీలకమైన ముందడుగు వేసింది. తన నెక్సా, అరీనా లైనప్‌లలోని వాహనాలకు అధునాతన భద్రతా ప్రమాణాలను జోడించింది. ముఖ్యంగా, తన ఆల్-న్యూ డిజైర్ సెడాన్‌కు భారత్ న్యూ కార్ అసెస్‌మెంట్ ప్రోగ్రామ్ (BNCAP) నుంచి 5-స్టార్ సేఫ్టీ రేటింగ్ సాధించడం ద్వారా భద్రతపై తన నిబద్ధతను చాటుకుంది. ఈ ఘనత సాధించిన తొలి సెడాన్‌గా డిజైర్ నిలిచింది.

**భద్రతే ప్రథమ ప్రాధాన్యం**

నెక్సా రిటైల్ ఛానెల్ ప్రారంభించి 10 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా, మారుతి సుజుకి 'నెక్సా సేఫ్టీ షీల్డ్', 'అరీనా సేఫ్టీ షీల్డ్' పేరిట ఈ కొత్త భద్రతా కార్యక్రమాలను ప్రారంభించింది. ఈ సందర్భంగా మారుతి సుజుకి మార్కెటింగ్ & సేల్స్ సీనియర్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ పార్థో బెనర్జీ మాట్లాడుతూ, "భద్రత తమ సంస్థకు ఎల్లప్పుడూ వ్యూహాత్మక ప్రాధాన్యత. ప్రభుత్వ నిబంధనల గడువుకు ముందే వాహన భద్రతను మెరుగుపరిచేందుకు గణనీయమైన చర్యలు తీసుకున్నాం" అని తెలిపారు. అన్ని మోడళ్లలో ఎలక్ట్రానిక్ స్టెబిలిటీ ప్రోగ్రామ్ (ఈఎస్‌పీ), 14 మోడళ్లలో ఆరు ఎయిర్‌బ్యాగ్‌లను ప్రామాణికంగా అందిస్తున్నామని ఆయన వివరించారు.

**స్టాండర్డ్‌గా ఆరు ఎయిర్‌బ్యాగ్‌లు, ఈఎస్‌పీ**

మారుతి సుజుకి తన వాహనాల్లో భద్రతను గణనీయంగా పెంచింది. ముఖ్యంగా 14 మోడళ్లలో ఆరు ఎయిర్‌బ్యాగ్‌లను స్టాండర్డ్ ఫీచర్‌గా అందిస్తోంది. వీటితో పాటు, హిల్ హోల్డ్ అసిస్ట్‌తో కూడిన ఎలక్ట్రానిక్ స్టెబిలిటీ ప్రోగ్రామ్ (ఈఎస్‌పీ), ఎలక్ట్రానిక్ బ్రేక్-ఫోర్స్ డిస్ట్రిబ్యూషన్ (ఈబీడీ)తో కూడిన యాంటీ-లాక్ బ్రేకింగ్ సిస్టమ్ (ఏబీఎస్), రివర్స్ పార్కింగ్ సెన్సార్లు, ISOFIX చైల్డ్ సేఫ్టీ యాంకరేజ్‌లు వంటి కీలక ఫీచర్లను అన్ని వాహనాల్లోనూ అందుబాటులోకి తెచ్చింది. ప్రీమియం మోడల్స్ అయిన ఇన్విక్టోలో లెవెల్ 2 ఏడీఏఎస్ (అడ్వాన్స్‌డ్ డ్రైవర్ అసిస్టెన్స్ సిస్టమ్), 360-డిగ్రీ కెమెరా, హెడ్స్-అప్ డిస్‌ప్లే వంటి అత్యాధునిక సదుపాయాలు కూడా ఉన్నాయి.

**భారత్ ఎన్‌క్యాప్‌లో సత్తా చాటిన మారుతి**

భద్రతా పరీక్షల్లో మారుతి సుజుకి వాహనాలు అద్భుతమైన పనితీరు కనబరుస్తున్నాయి. ఆల్-న్యూ డిజైర్ సెడాన్ BNCAP నుంచి 5-స్టార్ రేటింగ్ అందుకోగా, ప్రముఖ హ్యాచ్‌బ్యాక్ బాలెనో 4-స్టార్ రేటింగ్‌ను దక్కించుకుంది. ఈ ఫలితాల వెనుక కంపెనీ అనుసరిస్తున్న కఠినమైన టెస్టింగ్ విధానాలు ఉన్నాయి. రోహ్‌తక్‌లో రూ. 3,800 కోట్ల వ్యయంతో ఏర్పాటు చేసిన తమ రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ కేంద్రంలో, ప్రతి మోడల్‌ను 50కి పైగా క్రాష్ టెస్టులకు గురిచేస్తున్నట్లు కంపెనీ వెల్లడించింది. ఈ చర్యల ద్వారా, హ్యాచ్‌బ్యాక్‌ల నుంచి ఎస్‌యూవీల వరకు అన్ని విభాగాలలోని వినియోగదారులకు సురక్షితమైన, నమ్మకమైన డ్రైవింగ్ అనుభవాన్ని అందించాలనే తన లక్ష్యాన్ని మారుతి సుజుకి స్పష్టం చేస్తోంది.

# విశాఖలో ఉత్సాహంగా ఏపీఎల్





**వరుస విజయాలతో విజయవాడ సన్ షైనర్స్**

**కాకినాడ కింగ్స్‌పై 24 పరుగుల తేడాతో గెలుపు**


**171 పరుగులకే ఆలౌట్ అయిన కాకినాడ కింగ్స్**

**భీమవరం బుల్స్ వర్సెస్ రాయల్స్ ఆఫ్ రాయలసీమ జట్ల మధ్య పోటీ**

**విశాఖపట్నం :** విశాఖలో జరుగుతున్న ఏపీఎల్ సీజన్ 1 క్రికెట్ పోటీలు అత్యంత ఉత్సాహ భరిత వాతావరణంలో కొనసాగుతున్నాయి. పలు జట్ల మధ్య జరుగుతున్న మ్యాచ్లు హెూరాహెూరీగా సాగుతున్నాయి. ఈ నేపథ్యంలోనే విజయ వాడ సన్ షైనర్స్ జట్టు వరుస విజయాలతో దూసుకుపోతుంది. ఆదివారం మధ్యాహ్నం విశాఖపట్నం ఏసీఏ-వీడీసీఏ అంతర్జాతిక క్రికెట్ గ్రౌండ్లో లో జరిగిన నాలుగో మ్యాచ్ లో విజయవాడ సన్ మైసర్స్. కాకినాడ కింగ్స్ తలపడ్డాయి ఈ మ్యాచ్లో లో నిజయవాడ సన్ ప్రెసర్స్. జట్టు కాకినాడ కింగ్స్ పై 24 పరుగుల తేడాతో విజయం సాధించి ఈ టోర్నీలో రెండవ విజయాన్ని నమోదు చేసింది. టాస్ ఓడిపోయి తొలుత బ్యాటింగ్ చేసిన విజయవాడ సన్ ప్రెసర్స్ జట్టు నిర్ణీత 20 ఓవర్లలో వికెట్లు కోల్పోయి 105 పరుగులు చేయగా 100 పేరుగులు విజయ లక్ష్యంతో బరిలో దిగిన కాకినాడ కింగ్స్ 19.1 ఓవర్లలో విజయానికి మరో 24 పరుగుల దూరంలో ఉండగా 171 పరుగులకు అల్ అవుట్ అయింది. రెండో విజయం ఖారాలో వేసుకున్న వింయ వాడ సన్ షైనర్స్ టీమ్ బ్యాటింగ్, బౌలింగ్ తన సత్తా చూపిం చింది. మొదట బ్యాటింగ్ చేసిన విజయవాడనేన్ ప్రెసర్స్ జట్టు నిర్ణీత 20 ఓవర్లలో 5 వికెట్లు కోల్పోయి 105 పరుగులు సాధించింది.. విజయవాడనన్ సైనర్స్ జట్టు బ్యాటర్లలో అహీర్ అబ్బాస్ 10 బంరు లలో 4 సిక్సులు, 7 ఫోర్లతో 117 పరుగులు సాధించి మెరుపు కన్నింగ్స్ ఆడాడు. అదేవిధంగా మరో బ్యాటర్ గరిమెళ్ళ సాయి పూర్ణ తేజని బంతుల్లో 2 సిక్స్ 3 ఫోర్ లతో 16 పరుగులు సాధించి అతనికి అండగా నిలిచాడు. వీరి ఇరువురితోపాటు ఎం.అభినన్ 20. ధీరజ్ కుమార్ 23, ఎం.వంశీకృష్ణ 19, పరుగులు చేసి జట్టు భారీ స్కోర్ సాధించడంలో కీలక పాత్ర పోషించారు. కాకినాడ కింగ్స్ బౌలింగ్ విభాగంలో ఎం. ఆంజనేయులు 3 వికెట్లు, కే సుదర్శన్ 2 వికెట్లు తీశారు. అనంతరం బ్యాటింగ్ కు దిగిన కాకినాడ కింగ్స్ జట్టులో పి. పండూల్కర్ 27 బంతులలో 1 నిక్సులు, 3 ఫోర్లతో 48 పరుగులు, కెప్టెన్ శ్రీకర్ భరత్ 21 బంతులలో 3 సిక్స్ లు ఫోర్ లతో 14 పరుగులు, ఎం.రవికిరణ్ 12 బంతులలో గిసిస్సలు పోర్లతో 31 పరుగులు మినహామిగిలిన బ్యాటర్లు ఎవరు గుంచిన మేత రాటించకపోవడంతో కాకినాడ కింగ్స్ జట్టు ఓటమిపాలైంది. బదే విదంగా బౌలింగ్ విభాగంలో విజయవాడవాన్ ఫైనర్స్ జట్టు బౌలర్లు వై. ప్రత్విరాజ్, తన్నేరు భరత్ చేరో 3 వికెట్లు తీయగా కె.ఎస్.ఎస్ రాజు రెండు వికెట్లు, ఎ. లెబిత్ మోహన్, గొల్లపూడి వెంకట సుమిత్ చేరో ఒక వికెట్ తీసుకుని విజయవాడ ఫైనర్స్ విజయంలో కీలకల పాత్ర పోషించారు. ఈ మ్యాచ్ లోని మెరుపు వేగంతో అర్థ సెంచరి సాధించిన జహీర్ అబ్బాస్ కు ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డుతో పాటు పవర్ ఫుల్ స్ట్రైకర్ ఆఫ్ & మ్యాచ్ అవార్డ్ లభించింది. ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డ్ అందుకున్న జహీర్ అబ్బాస్ కు మెడల్, పదివేల రూపాయల చెక్కును ఏపీఎల్ గవర్నింగ్ కౌన్సిల్ చైర్మన్ సుజయ్' కృష్ణ రంగారావు అందించగా, పవర్ ఫుల్ స్ట్రిక్రర్ ఆఫ్ ది మ్యాచ్ ఆవార్డ్ అందుకున్న జహీర్ అబ్బాస్ (విజయవాడ సన్ ఫైనర్స్) కు పదివేల రూపాయల చెక్కును ఎపీఎల్ గవర్నింగ్ కౌన్సిల్ మెంబర్ ఆస్కార్ వినోద్ అందించారు, బెస్ట్ ఎకానమీ అవార్డ్ అందుకున్న ఎమ్.ఆంజనేయులు (కాశీనాద కింగ్స్) కు ఏసీఏ వైస్ ప్రెసిడెంట్ వి.వి. ఆర్ ప్రశ్వార్ పదివేలరూపాయల చెక్కును అందించారు. క్యాచ్ ఆఫ్ ది మ్యార్ అవార్డ్ అందుకున్న అశ్విన్ హెబ్బర్ (విజయవాడ సన్ ఫైనర్స్) కు పదివేల రూపాయల చెక్కును కాకినాడకింగ్స్ లో ఓనర్ సిబిల్ అందించారు.

**150 మంది బధిరులకు, అనాదలకు విందు:**

రెండో మ్యాచ్లో భీమవరం బుల్స్ వర్సెస్ రాయల్స్ ఆఫ్ రాయ లసీమ జట్లు తలపడ్డాయి. ఆదివారం సాయంత్రం ప్రారంభమైన ఈ మ్యాన్ను చూసేందుకు సుమారు 150 మంది బధరులు, అనాడ చిన్నారులకు ఆంధ్రా క్రికెట్ అసోసియేషన్ అన్ని సదుపాయాలు కల్పించింది. వీరికి ఏసీఏ గవర్నింగ్ కౌన్సిల్ చైర్మన్ సుజయ కృష రంగారావు. ఏసీఏ ఉపాద్యములు పి.వి.ఆర్ ప్రశాంక్లు చిన్నారులతో ముర్వహించడంతో పాటు వారికి స్నాక్స్, కూల్ డ్రింక్స్, విందులో జనం ఏర్పాటు చేశారు. అలాగే వారితో కలిసి మ్యాచ్ వీక్షించారు.



# భారత్‌లోని ఈ గ్రామం ప్రపంచవ్యాప్తంగా ఫేమస్..

# ఇక్కడి వారు ఎంత రిచ్ అంటే..

భారతీయ గ్రామాలంటే మనకు సాధారణంగా ప్రకృతి అందాలు, పాడి పంటలు, చేలల్లో పనిచేసే రైతులు గుర్తొస్తారు. కానీ ఈ కథనంలో మనం చెప్పుకోబోయే గ్రామంలో అంతా సంపన్నులే. ప్రతి వ్యక్తీ దాదాపుగా ఒక లక్షాధికారే. గుజరాత్‌లో ఉన్న ఈ గ్రామం ప్రపంచంలోనే అత్యంత సంపన్నమైన వాటిల్లో ఒకటిగా పేరు పొందింది. మరి ఈ గ్రామం విశేషాలు ఏంటో తెలుసుకుందాం.

కచ్ జిల్లాలోని మాధాపార్ గ్రామం దేశంలోనే అత్యంత సంపన్నమైనది. ఇక్కడి జనాభా సుమారు 92 వేలు. దాదాపు 7600 ఇళ్లు ఇక్కడ ఉన్నాయి. ఇక్కడి వారికి అవసరాల కోసం ఏకంగా 17 బ్యాంక్ బ్రాంచ్‌లు ఏర్పాటు చేయాల్సి వచ్చిందంటేనే గ్రామస్థుల రేంజ్ ఏంటో అర్థం చేసుకోవచ్చు. ఈ బ్యాంకుల్లో సుమారు రూ.5 వేల కోట్లు ఉండొచ్చని ఓ అంచనా. ఇక్కడి కుటుంబాల్లోని చాలా మంది విదేశాల్లో సెటిలయ్యారు. కానీ మాతృభూమిపై మమకారంలో ఈ ఎన్నారైలంతా తమ సొంత గ్రామానికి డబ్బు పంపిస్తూ ఉంటారు. సొంత ఖర్చులతో ఇక్కడ మౌలిక వసతులు అభివృద్ధి చేసి గ్రామాన్ని గుర్తు పట్టలేనంతగా మార్చేశారు. విద్య, వైద్యం విషయంలో గ్రామ-స్థులకు ఎలాంటి ఇబ్బంది రాకుండా ఎన్నారైలు అన్ని ఏర్పాట్లు చేశారు. కచ్ ప్రాంతానికి చెందిన మిస్త్రీ కమ్యూనిటీ వారు 12వ శతాబ్దంలో ఈ గ్రామాన్ని ఏర్పాటు చేశారని స్థానికులు చెబుతారు. గుజరాత్‌లో పలు దేవాలయాలు, చారిత్రక కట్టడాలను ఏర్పాటు చేసిన వర్గంగా మిస్త్రీలకు పేరుంది. అయితే, మాధాపార్‌లో కాలక్రమంలో అన్ని వర్గాల వారు నివాసం ఏర్పాటు చేసుకున్నారు. ప్రస్తుతం గుజరాత్ సాంస్కృతిక వైభవానికి ఈ గ్రామం చిహ్నంగా నిలుస్తోంది. మాధాపార్ గ్రామంలో స్కూళ్లు, కాలేజీలు, బ్యాంకులు, హెల్త్ సెంటర్‌లు, పార్కులు, పక్కా రోడ్లు వంటి సౌకర్యాలన్నీ ఉన్నాయి. ఇది గ్రామమే అయినా నగరాలతో సరితూగే మౌలిక వసతులను ఏర్పాటు చేసుకున్నారు. కష్టించి పని చేయడం, నిబద్ధత, మూలాలపై మక్కువ ఉంటే ఎంతటి అభివృద్ధి సాధించొచ్చో తమ గ్రామాన్ని చూసి అర్థం చేసుకోవచ్చని స్థానికులు చెబుతున్నారు.

# సీఎస్ఈలో 5,261.. కోర్‌లో 6,075

**తుది విడత కౌన్సెలింగ్ తర్వాత బీటెక్‌లో మిగిలిన సీట్లు**

**భర్తీ కాని సీట్లు 11,638.. 18, 19న ఇంటర్నల్ స్లైడింగ్**



**హైదరాబాద్, ఆగస్టు 10 :** ఇంజనీరింగ్‌లో ప్రవేశాలకు ఉద్దేశించిన ఎప్‌సెట్ తుది విడత కౌన్సెలింగ్ ముగిసింది. ఇప్పటి వరకు రెండు విడతలు పూర్తి కాగా తాజాగా చివరి విడత కౌన్సెలింగ్ కూడా పూర్తవడంతో అర్హులైన అభ్యర్థులకు ఆదివారం సీట్లు కేటాయించారు. రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 180 ఇంజనీరింగ్ కళాశాలల్లో కన్వీనర్ కోటాలో మొత్తం 91,649 సీట్లు అందుబాటులో ఉండగా.. తుది విడత కౌన్సెలింగ్ పూర్తయ్యాక 80,011 (87.3%) సీట్లు భర్తీ అయ్యాయి. 11,638 సీట్లు మిగిలాయి. మిగిలిన మొత్తం సీట్లలో కంప్యూటర్ సైన్స్ (సీఎసఈ) అనుబంధంగా ఉన్న 19 బ్రాంచిల్లో 5,261 సీట్లున్నాయి. సీఎసఈలో అత్యధికంగా 30,678 సీట్లుండగా 28,787 (93.84%) భర్తీ అయి 1,891 మిగిలిపోయాయి. సీఎసఈ ఏఐ, ఎంఎల్ 15,189 సీట్లలో 14,167 (93.27%) సీట్లు భర్తీకాగా 1,022 సీట్లు మిగిలాయి. కోర్ ఇంజనీరింగ్‌లో సీట్ల భర్తీ ఈసారి గతంతో పోలిస్తే ఎక్కువగా ఉన్నప్పటికీ.. 6,075 సీట్లు భర్తీ కాలేదు. కళాశాల పరిధిలో ఇతర బ్రాంచిల్లో ఖాళీ సీట్ల భర్తీకి ఈ నెల 18, 19న ఇంటర్నల్ స్లైడింగ్ నిర్వహించనున్నట్టు సాంకేతిక విద్యాశాఖ కమిషనర్, ఎప్‌సెట్ కన్వీనర్ శ్రీదేవసేన తెలిపారు. తర్వాత స్పాట్‌కౌన్సెలింగ్ ఉంటుందన్నారు.

ప్రతి అక్షరం - ప్రజల కోసం
రోమింగ్ న్యూస్
తెలుగు దినపత్రిక
సోమవారం
11 ఆగస్టు
2025




# మతిమరుపు సమస్య ఇబ్బందులకు గురి చేస్తుందా..?



**అయితే ఈ ఆహారాలను రోజూ తినండి..!**

వయస్సు మీద పడుతున్న కొద్దీ సహజంగానే ఎవరికైనా సరే మెదడు పనితీరు మందగిస్తుంది. దీంతో జ్ఞాపకశక్తి, ఏకాగ్రత తగ్గిపోతాయి. ఏ విషయంపై కూడా దృష్టి సారించలేకపోతుంటారు. ముఖ్యంగా మతిమరుపు సమస్య వస్తుంది. ఇది తీవ్రతరం అయితే అల్జీమర్స్‌కు దారి తీస్తుంది. అయితే కొందరు యుక్త వయస్సులో ఉన్నప్పటికీ మతిమరుపు సమస్యతో బాధపడుతుంటారు. మెదడు పనితీరు మందగించినట్లు అనిపిస్తుంది. దేనిపై కూడా ధ్యాస పెట్టలేకపోతుంటారు. ఏకాగ్రత లోపిస్తుంది. అలాంటి వారు కొన్ని రకాల ఆహారాలను తీసుకుంటే ఎంతగానో మేలు జరుగుతుంది. మతిమరుపు అనేది పలు రకాల కారణాల వల్ల వస్తుంది. విటమిన్లు, మినరల్స్, యాంటీ ఆక్సిడెంట్ల లోపం ఉంటే ఈ సమస్య ఎదురవుతుంది. అందుకు గాను కొన్ని ఆహారాలను తీసుకోవాల్సి ఉంటుంది. ఆ ఆహారాలు ఏమిటో ఇప్పుడు తెలుసుకుందాం.

**చేపలు..**

చేపలు మన ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయి. వీటిల్లో ఒమెగా 3 ఫ్యాటీ యాసిడ్లు అధికంగా ఉంటాయి. అలాగే డోకోసాహెగ్జాఇనోయిక్ యాసిడ్ (డీహెచ్ఏ) కూడా ఉంటుంది. ఇవి మెదడు కణాలను నిర్మించేందుకు సహాయం చేస్తాయి. దీని వల్ల మెదడు, నాడీ మండల వ్యవస్థ కణాలు ఉత్తేజితం అవుతాయి. మెదడు పనితీరు మెరుగు పడుతుంది. జ్ఞాపకశక్తి, ఏకాగ్రత పెరుగుతాయి. మతిమరుపు తగ్గుతుంది. వారంలో కనీసం 2 సార్లు చేపలను తింటుంటే మతిమరుపు సమస్య నుంచి బయట పడవచ్చు. అలాగే మనకు అనేక రకాల బెర్రీ పండ్లు సైతం అందుబాటులో ఉన్నాయి. బ్లూబెర్రీలు, స్ట్రాబెర్రీలు, బ్లాక్ బెర్రీలు, రాస్ప్‌బెర్రీలను తరచూ ఆహారంలో భాగం చేసుకోవాలి. ఈ బెర్రీ పండ్లలో ఫ్లేవనాయిడ్స్, ఆంథో సయనిన్స్ అనబడే యాంటీ ఆక్సిడెంట్లు అధికంగా ఉంటాయి. ఇవి యాంటీ ఇన్‌ఫ్లామేటరీ గుణాలను కూడా కలిగి ఉంటాయి. ఇవి మెదడుపై పడే ఆక్సీకరణ ఒత్తిడిని తగ్గిస్తాయి. దీంతో మెదడు కణాలు వాపులకు గురి కాకుండా ఉంటాయి. మెదడు కణాలు ఉత్తేజితం చెంది ఆరోగ్యంగా ఉంటాయి. దీని వల్ల మెదడు చురుగ్గా మారుతుంది. మతిమరుపు తగ్గుతుంది.

**ఆకుకూరలు..**

ఆకుపచ్చని కూరగాయలు, ఆకుకూరలను మెదడుకు అద్భుతమైన ఆహారంగా చెప్పవచ్చు. పాలకూర ఈ జాబితాలో ప్రథమ స్థానంలో నిలుస్తుంది. ఇందులో విటమిన్ కె, లుటీన్, ఫోలేట్, బీటా కెరోటిన్ అధికంగా ఉంటాయి. ఇవి మానసిక ఆరోగ్యాన్ని మెరుగు పరుస్తాయి. మెదడు యాక్టివ్‌గా పనిచేసేలా చేస్తాయి. మెదడు కణాలను నిర్మించేందుకు సహాయం చేస్తాయి. దీంతో జ్ఞాపకశక్తి పెరుగుతుంది. మతిమరుపు తగ్గిపోతుంది. అలాగే వాల్ నట్స్, బాదంపప్పు, గుమ్మడి విత్తనాలు, పొద్దు తిరుగుడు విత్తనాలను రోజూ తింటున్నా కూడా ఎంతో మేలు జరుగుతుంది. వీటిల్లో విటమిన్ ఇ అధికంగా ఉంటుంది. ఇది మెదడు కణాలకు జరిగే నష్టాన్ని నివారిస్తుంది. మెదడు కణాలను ఆరోగ్యంగా ఉంచుతుంది. వీటిల్లో ఉండే ఒమెగా 3 ఫ్యాటీ యాసిడ్లు, జింక్, మెగ్నిషియం, కాపర్, ఐరన్ వంటి పోషకాలు నాడీ మండల వ్యవస్థను ఆరోగ్యంగా ఉంచుతాయి. మతిమరుపు సమస్య తగ్గేలా చేస్తాయి.

**కోడిగుడ్డు..**

రోజూ ఒక కోడిగుడ్డును తింటే ఆరోగ్యంగా ఉండవచ్చని, ఎలాంటి రోగాలు రావని వైద్యులు చెబుతుంటారు. అయితే రోజుకు ఒక గుడ్డును తింటే మెదడు సైతం ఆరోగ్యంగా ఉంటుంది. యాక్టివ్‌గా పనిచేస్తుంది. కోడిగుడ్లలో కోలిన్ ఉంటుంది. ఇది అసిటైల్ కోలిన్ అనే న్యూరోట్రాన్స్‌మిటర్‌ను ఉత్పత్తి అయ్యేలా చేస్తుంది. దీని వల్ల జ్ఞాపకశక్తి పెరుగుతుంది. మానసిక ఆరోగ్యం మెరుగు పడుతుంది. గుడ్లలో ఉండే విటమిన్లు బి6, బి12, ఫోలేట్ వయస్సు మీద పడడం వల్ల మెదడు కణాలు క్షీణించే రేటును తగ్గిస్తాయి. దీంతో మెదడు ఎల్లప్పుడూ ఉత్తేజంగా ఉంటుంది. మతిమరుపు తగ్గిపోతుంది. అయితే కోడిగుడ్డులో ఉండే పచ్చని సొనను తింటేనే ఈ లాభాలు కలుగుతాయి. అలాగే పసుపు కూడా మెదడు ఆరోగ్యానికి మేలు చేస్తుంది. పసుపు కలిపిన పాలను తాగుతుంటే మెదడు ఆరోగ్యంగా ఉండడమే కాకుండా మెదడు కణాలు నిర్మాణమవుతాయి. దీంతో మతిమరుపు తగ్గుతుంది. జ్ఞాపకశక్తి, ఏకాగ్రత పెరుగుతాయి. ఇలా పలు ఆహారాలను తరచూ తీసుకుంటుంటే మతిమరుపు సమస్యను తగ్గించుకోవచ్చు.



# మునగాకులను ఎలా తినాలి..?

## వీటిలో ఏమేం లాభాలు కలుగుతాయి..?

కూరగాయలు, ఆకుకూరలు అంటే మనకు మార్కెట్‌లో అందుబాటులో ఉన్నవే కనిపిస్తాయి. కానీ మన చుట్టూ పరిసరాల్లో ఉండే వాటి గురించి అంతగా ఆలోచించం. నిజానికి అలాంటి కూరగాయలు లేదా ఆకుకూరల్లోనే అనేక ఔషధ గుణాలు ఉంటాయి. అలాంటి వాటిల్లో మునగాకులు కూడా ఒకటి అని చెప్పవచ్చు. వీటిని బయట మార్కెట్‌లో విక్రయించరు. అలా అని చెప్పి వీటిని తినకూడదు అని కాదు, తినవచ్చు, కానీ వాటిని తినాలని చెప్పి చాలా మందికి అవగాహన లేదు, ఆయుర్వేదం దీని గురించి చాలా స్పష్టంగా వివరించింది. మునగాకులు ఏకంగా 300కు పైగా రోగాలను నయం చేస్తాయని ఆయుర్వేద వైద్యులు చెబుతుంటారు. అయితే మునగాకులు ఆరోగ్యకరమైనవి అని తెలుసు కానీ వాటిని ఎలా తినాలి.. అని చాలా మంది సందేహిస్తుంటారు. ఇందుకు ఆయుర్వేద వైద్యులు ఏమని సమాధానాలు చెబుతున్నారో ఇప్పుడు తెలుసుకుందాం.

**మునగాకుల పొడి..**

మునగాకులను ఎండబెట్టి పొడి చేసి ఆ పొడిని ఉపయోగించవచ్చు. దీన్ని మీరు రోజూ తాగే జ్యూస్‌లలో, స్మూతీల వంటి వాటిలో కలిపి తీసుకోవచ్చు. రోజుకు 1 నుంచి 2 టీస్పూన్ల మునగాకు పొడిని వాడితే సరిపోతుంది. ఒక గ్లాస్ యాపిల్ లేదా నారింజ పండ్ల జ్యూస్‌లోనూ ఈ పొడిని కలిపి తీసుకోవచ్చు. సలాడ్స్, రోస్ట్ చేయబడిన కూరగాయలు, పాస్తా, కోడిగుడ్లపై ఈ పొడిని చల్లి తినవచ్చు. సూప్‌లు, చారు, రసం వంటి వాటిల్లోనూ కలిపి తీసుకోవచ్చు. మునగాకుల పొడితో టీ తయారు చేసి తాగవచ్చు. వేడి నీటిలో మునగాకుల పొడిని కలిపి 5 నిమిషాల పాటు అలాగే ఉంచాలి. తరువాత నీటిని వడకట్టి అందులో రుచికోసం తేనె, నిమ్మరసం కలిపి తాగవచ్చు. మీరు తినే గోధుమ బ్రెడ్ వంటి వాటిపై కూడా ఈ పొడిని చల్లి తినవచ్చు. పెరుగు, ఓట్‌మీల్, చియా విత్తనాలతోనూ కలిపి తినవచ్చు.

**మునగాకులు..**

మీరు తినే సలాడ్స్‌లో మునగాకులను నేరుగా కలిపి తినవచ్చు. రోజూ చేసుకునే కూరల్లోనూ మునగాకులను కొద్దిగా వేయవచ్చు. సూప్‌లలోనూ మునగాకులను వేసి తీసుకోవచ్చు. ఈ విధంగా మునగాకులను లేదా వాటి పొడిని తీసుకుంటే అనేక లాభాలు కలుగుతాయి. అయితే పొడి రూపంలో తీసుకుంటే 1 లేదా 2 టీస్పూన్లకు మించకూడదు. లేదంటే సైడ్ ఎఫెక్ట్స్ సంభవించే అవకాశాలు ఉంటాయి. ఇక మునగాకుల్లో అనేక పోషకాలు ఉంటాయి. ఇవి మనల్ని ఆరోగ్యంగా ఉంచుతాయి. రోగాలు రాకుండా చూస్తాయి. మునగాకుల్లో విటమిన్ సి అధికంగా ఉంటుంది. ఇది రోగ నిరోధక శక్తిని పెంచుతుంది. ఈ ఆకుల్లో ఉండే విటమిన్ ఎ కంటి చూపును పెంచడంతోపాటు రోగ నిరోధక వ్యవస్థ బలంగా మారేలా చేస్తుంది. పాలు, పాలకూర వంటి వాటి కన్నా మునగాకుల్లోనే కొన్ని వందల రెట్ల క్యాల్షియం ఎక్కువగా ఉంటుంది.

**లాభాలు..**

మునగాకుల్లో ఐరన్ సమృద్ధిగా ఉంటుంది. ఇది రక్తం తయారయ్యేలా చేస్తుంది. రక్తహీనతను తగ్గిస్తుంది. మునగాకుల్లో ఉండే పొటాషియం రక్త సరఫరాను మెరుగు పరుస్తుంది. బీపీ అదుపులో ఉండేలా చేస్తుంది. ఈ ఆకుల్లోని మెగ్నిషియం కండరాలను ప్రశాంత పరుస్తుంది. దీంతో కండరాల నొప్పులు తగ్గిపోతాయి. రాత్రి పూట పిక్కలు పట్టుకుపోకుండా ఉంటాయి. మునగాకుల్లో క్వర్సెటిన్, క్లోరోజెనిక్ యాసిడ్, బీటా కెరోటిన్ వంటి శక్తివంతమైన యాంటీ ఆక్సిడెంట్లు అధిక మొత్తంలో ఉంటాయి. ఇవి శరీరంలో అంతర్గతంగా వచ్చే వాపులను తగ్గిస్తాయి. దీంతో రక్త నాళాలు ఆరోగ్యంగా ఉంటాయి. గుండె పోటు రాకుండా నివారిస్తాయి. కొలెస్ట్రాల్ అధికంగా ఉన్నవారు రోజూ మునగాకులను తింటుంటే ఎంతగానో ఫలితం ఉంటుంది. ఈ ఆకులను తినడం వల్ల లేదా పొడిని వాడడం వల్ల షుగర్ లెవల్స్ సైతం తగ్గుతాయి. డయాబెటిస్ అదుపులో ఉంటుంది. ఇలా మునగాకులను తీసుకుంటే అనేక లాభాలను పొందవచ్చు.

# ఈ పండ్లు విడిచిపెట్టకుండా తినండి

సాధారణంగా చాలా మంది తమకు తెలిసిన పండ్లనే తరచూ తింటుంటారు. వాటిల్లో సీజనల్ పండ్లు కూడా ఉంటాయి. అయితే తెలియని పండ్లు మార్కెట్‌లో అందుబాటులో ఉన్నా వాటి గురించి అంతగా పట్టించుకోరు. కానీ అవే అనేక లాభాలను అందిస్తాయి. అలాంటి పండ్లను తినకపోతే అనేక ఆరోగ్య ప్రయోజనాలను కోల్పోతారు. అలాంటి పండ్లలో మల్బెర్రీ పండ్లు కూడా ఒకటి. ఇవి మనకు చాలా చోట్ల లభిస్తున్నాయి. సూపర్ మార్కెట్లతోపాటు బయట పండ్ల దుకాణాల్లోనూ చిన్న చిన్న బాక్సుల్లో ఈ పండ్లను ఉంచి విక్రయిస్తున్నారు. ఇవి అంత తియ్యగా ఉండవు. కానీ రుచిగానే ఉంటాయి. ఈ పండ్లు అనేక పోషకాలను కలిగి ఉంటాయి. వీటిని పోషకాలకు నిలయంగా చెబుతుంటారు. ఈ పండ్లను తింటే పలు వ్యాధులను నయం చేసుకోవడమే కాకుండా అనేక ఆరోగ్య ప్రయోజనాలు కూడా కలుగుతాయని పోషకాహార నిపుణులు చెబుతున్నారు.

**నొప్పులు, వాపులకు..**

మల్బెర్రీ పండ్లలో ఫ్లేవనాయిడ్స్, ఆంథోసయనిన్స్ వంటి యాంటీ ఆక్సిడెంట్లు అధికంగా ఉంటాయి. ఇవి శరీరంలో అంతర్గతంగా ఉండే వాపులను, ఆక్సీకరణ ఒత్తిడిని తగ్గిస్తాయి. ఫ్రీ ర్యాడికల్స్‌ను తొలగిస్తాయి. దీంతో గుండె పోటు, క్యాన్సర్, డయాబెటిస్ వంటి వ్యాధులు రాకుండా అడ్డుకోవచ్చు. ఈ పండ్లలో ఉండే రెస్వెరెట్రాల్, ఆంథో సయనిన్స్ యాంటీ ఇన్ ఫ్లామేటరీ గుణాలను కలిగి ఉంటాయి. అందువల్ల ఈ పండ్లను తింటుంటే కీళ్లు, కండరాల నొప్పుల నుంచి ఉపశమనం లభిస్తుంది. ముఖ్యంగా ఆర్థరైటిస్ ఉన్నవారికి మేలు జరుగుతుంది. శరీరంలోని వాపులు సైతం తగ్గిపోతాయి. మల్బెర్రీ పండ్లలో



డీఎన్‌జే అనే ఓ సమ్మేళనం ఉంటుంది. దీని వల్ల మనం తిన్న ఆహారంలో ఉండే పిండి పదార్థాలు గ్లూకోజ్ గా మారి రక్తంలో నెమ్మదిగా కలుస్తాయి. దీంతో షుగర్ లెవల్స్ పెరగకుండా ఉంటాయి. ఈ పండ్లను తినడం వల్ల ఇన్సులిన్‌ను శరీరం మెరుగ్గా ఉపయోగించుకుంటుంది. దీంతో షుగర్ లెవల్స్ తగ్గుతాయి. అందువల్ల డయాబెటిస్ ఉన్నవారికి ఈ పండ్లు ఎంతో మేలు చేస్తాయి.

**గుండె ఆరోగ్యానికి..**

మల్బెర్రీ పండ్లలో ఉండే అనేక పోషకాలు హృదయ సంబంధిత వ్యవస్థను ఆరోగ్యంగా ఉంచుతాయి. ఈ పండ్లను తింటుంటే శరీరంలోని చెడు కొలెస్ట్రాల్ తగ్గుతుంది. మంచి కొలెస్ట్రాల్ పెరుగుతుంది. దీంతో గుండె జబ్బులు రాకుండా అడ్డుకోవచ్చు. ఈ పండ్లలో ఉండే పొటాషియం రక్త సరఫరాను మెరుగు పరుస్తుంది. దీంతో బీపీ నియంత్రణలో ఉంటుంది. హైబీపీ ఉన్నవారికి ఈ పండ్లు ఎంతో మేలు చేస్తాయి. మల్బెర్రీ పండ్లలో విటమిన్ సి అధికంగా ఉంటుంది. ఇది శక్తివంతమైన యాంటీ ఆక్సిడెంట్‌గా పనిచేస్తుంది. రోగ నిరోధక వ్యవస్థను పటిష్టంగా ఉంచుతుంది. చర్మం సురక్షితంగా ఉండేలా చూస్తుంది. మల్బెర్రీ పండ్లలో ఉండే ఐరన్ ఎర్ర రక్త కణాల ఉత్పత్తికి సహాయ పడుతుంది. దీని వల్ల రక్తం తయారవుతుంది. రక్తహీనత తగ్గుతుంది.

**జీర్ణ వ్యవస్థకు..**

మల్బెర్రీ పండ్లలో విటమిన్లు కె, ఇ సైతం అధికంగా ఉంటాయి. విటమిన్ కె వల్ల గాయాలు అయినప్పుడు రక్తం త్వరగా గడ్డకడుతుంది. దీంతో రక్త స్రావం జరగకుండా ఆపవచ్చు. విటమిన్ ఇ యాంటీ ఆక్సిడెంట్‌లా పనిచేస్తుంది. కణాలకు జరిగే నష్టాన్ని నివారిస్తుంది. మల్బెర్రీ పండ్లలో ఫైబర్ అధికంగా ఉంటుంది. ఇది జీర్ణ వ్యవస్థను ఆరోగ్యంగా ఉంచుతుంది. మలబద్దకాన్ని తగ్గిస్తుంది. జీర్ణ వ్యవస్థలో మంచి బ్యాక్టీరియా వృద్ధి చెందేలా చేస్తుంది. దీంతో జీర్ణ వ్యవస్థ ఆరోగ్యంగా ఉంటుంది. మల్బెర్రీ పండ్లలో యాంటీ క్యాన్సర్ గుణాలు ఉంటాయి. అందువల్ల ఈ పండ్లను తింటుంటే క్యాన్సర్ కణాలు వృద్ధి చెందవు. దీనిపై సైంటిస్టులు అధ్యయనాలు కూడా నిర్వహిస్తున్నారు. ఇలా మల్బెర్రీ పండ్లను తినడం వల్ల అనేక లాభాలను పొందవచ్చు, కనుక ఇకపై మీకు ఈ పండ్లు కనిపిస్తే విడిచిపెట్టకుండా కొని తెచ్చుకుని తినండి.

# వాల్ నట్స్‌ను రోజూ అసలు ఎన్ని తినాలి..

ఎప్పుడు తినాలి.. వీటితో కలిగే లాభాలు ఏమిటి..?

ఆరోగ్యంగా ఉండేందుకు రోజూ నట్స్‌ను తినాలని పోషకాహార నిపుణులు, వైద్యులు చెబుతుంటారు. అయితే చాలా మంది బాదం, జీడిపప్పు, పిస్తా వంటి నట్స్‌ను తింటుంటారు. కానీ వాల్ నట్స్ జోలికి వెళ్లరు. వాస్తవానికి మిగిలిన నట్స్ కన్నా ఇవి ఎంతో బలవర్ధకమైనవని చెప్పవచ్చు. ఇతర నట్స్‌లో కన్నా వాల్ నట్స్‌లోనే పోషకాలు అధికంగా ఉంటాయని పోషకాహార నిపుణులు చెబుతున్నారు. అయితే వాల్ నట్స్‌ను తినాలని చాలా మంది ఆసక్తి చూపిస్తుంటారు. కానీ రోజుకు అసలు ఎన్ని వాల్ నట్స్‌ను తినాలి, అసలు వీటిల్లో ఉండే పోషకాలు ఏమిటి, ఈ నట్స్‌ను తింటే ఏం జరుగుతుంది.. అని సందేహిస్తుంటారు. అయితే ఇందుకు పోషకాహార నిపుణులు ఏమని సమాధానాలు చెబుతున్నారో ఇప్పుడు తెలుసుకుందాం. వాల్ నట్స్‌ను రోజుకు 4 నుంచి 7 వరకు తినవచ్చు. వీటిని కనీసం 6 నుంచి 8 గంటల పాటు నీటిలో నానబెట్టి తినాల్సి ఉంటుంది.

**ఇలా తినాలి..**

వాల్ నట్స్‌ను నేరుగా తినడం చాలా మందికి ఇబ్బందిగా ఉంటుంది. అలా తింటే కొందరికి వాంతికి వచ్చినట్లు ఉండడం, వికారంగా అనిపించడం వంటి లక్షణాలు కనిపిస్తాయి. కనుక ఈ నట్స్‌ను నీటిలో నానబెట్టి తినాల్సి ఉంటుంది. రాత్రి పూట నీటిలో నానబెట్టిన నట్స్‌ను ఉదయం తినాలి. లేదా ఉదయం నానబెడితే సాయంత్రం స్నాక్స్ రూపంలోనూ తినవచ్చు. ఇక వాల్ నట్స్‌ను తింటే మనకు అనేక అద్భుతమైన ప్రయోజనాలు కలుగుతాయి. ఈ నట్స్‌లో మన శరీరానికి కావల్సిన అనేక పోషకాలు ఉంటాయి. వాల్ నట్స్‌లో ఒమెగా 3 ఫ్యాటీ యాసిడ్లు అధికంగా ఉంటాయి. ఆల్ఫా లినోలీనిక్ యాసిడ్ కూడా ఎక్కువగానే ఉంటుంది. ఇవి శరీరంలో అంతర్గతంగా ఏర్పడే వాపులను తగ్గిస్తాయి. దీంతో గుండె పోటు, క్యాన్సర్ వంటి ప్రాణాంతక వ్యాధులు రాకుండా సురక్షితంగా ఉండవచ్చు. వాల్ నట్స్ గుండె ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయి. వీటిని తింటే కొలెస్ట్రాల్, బీపీ నియంత్రణలో ఉంటాయి. రక్త నాళాలు ఆరోగ్యంగా ఉంటాయి. దీంతో గుండె పోటు రాకుండా నివారించవచ్చు.



**మెదడు ఆరోగ్యానికి..**

వాల్ నట్స్ చూసేందుకు అచ్చం మెదడు ఆకారంలోనే ఉంటాయి. అందువల్ల ఈ నట్స్‌ను బ్రెయిన్ ఫుడ్ అని కూడా పిలుస్తారు. ఈ నట్స్‌లో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు మెదడు కణాలకు జరిగే నష్టాన్ని నివారిస్తాయి. ఆక్సీకరణ ఒత్తిడి ప్రభావం మెదడుపై పడకుండా చేస్తాయి. దీంతో మెదడు ఆరోగ్యంగా ఉంటుంది. ఉత్సాహంగా పనిచేస్తారు. చురుగ్గా ఉంటారు. అలాగే జ్ఞాపకశక్తి, ఏకాగ్రత పెరుగుతాయి. మతిమరుపు తగ్గుతుంది. పిల్లలకు ఈ నట్స్‌ను రోజూ తినిపిస్తే వారి మెదడు వికసిస్తుంది. చదువుల్లో రాణిస్తారు. తెలివి తేటలు పెరుగుతాయి. వాల్ నట్స్ ప్రీ బయోటిక్ ఆహారంగా పనిచేస్తాయి. ఈ నట్స్‌ను తింటే జీర్ణ వ్యవస్థలో మంచి బ్యాక్టీరియా వృద్ధి చెందుతుంది. ఇది జీర్ణ వ్యవస్థను ఆరోగ్యంగా ఉంచుతుంది.

**క్యాన్సర్ రాకుండా..**

వాల్ నట్స్‌లో చాలా శక్తివంతమైన యాంటీ ఆక్సిడెంట్లు ఉంటాయి. పాలిఫినాల్స్‌తోపాటు విటమిన్ ఇ, మెలటోనిన్ కూడా అధిక మొత్తంలో ఉంటాయి. ఇవి శరీర కణజాలానికి మరమ్మత్తులను నిర్వహిస్తాయి. కణాలకు జరిగే నష్టాన్ని నివారిస్తాయి. దీంతో క్యాన్సర్ రాకుండా అడ్డుకోవచ్చు. అధికంగా బరువు ఉన్నవారు వాల్ నట్స్‌ను తమ రోజువారి ఆహారంలో భాగం చేసుకుంటే అనేక ప్రయోజనాలు కలుగుతాయి. వాల్ నట్స్‌లో క్యాలరీలు అధికంగా ఉన్నప్పటికీ వీటిల్లో ప్రోటీన్లు, ఆరోగ్యకరమైన కొవ్వులు ఉంటాయి. కనుక ఇవి ఎక్కువ సేపు ఉన్నా ఆకలి వేయకుండా చేస్తాయి. కడుపు నిండుగా ఉన్న భావనను కలిగిస్తాయి. దీంతో ఆహారం తక్కువగా తింటారు. ఇది బరువు తగ్గేందుకు సహాయం చేస్తుంది. కనుక బరువు తగ్గాలని చూస్తున్న వారు వాల్ నట్స్‌ను తింటుంటే ప్రయోజనం ఉంటుంది. ఇలా వాల్ నట్స్‌ను రోజూ తినడం వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలను పొందవచ్చు.

ప్రతి అక్షరం - ప్రజల కోసం
రోమింగ్ న్యూస్
తెలుగు దినపత్రిక
సోమవారం
11 ఆగస్టు
2025



# రోకో భవిష్యత్‌పై నీలినీడలు

## ఆ కండీషన్‌కు ఒప్పుకోకుంటే వన్డేలకూ వీడ్కోలు తప్పదా?



ముంబై : ఆధునిక భారత క్రికెట్ దిగ్గజాలుగా వెలుగొందుతున్న భారత వన్డే జట్టు సారథి రోహిత్ శర్మ, స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీ క్రికెట్ కెరీర్ ముగిసినట్టేనా? ఇప్పటికే టీ20లు, టెస్టుల నుంచి తప్పుకున్న ఈ ద్వయం.. ప్రస్తుతానికి వన్డేలలో కొనసాగుతున్నది. రెండు ఫార్మాట్ల నుంచి వైదొలిగినా భారత వన్డే జట్టుకు రోహిత్ ఇప్పటికీ సారథిగా ఉన్నాడు. అయితే నవంబర్‌లో ఆస్ట్రేలియాతో జరుగబోయే వన్డే సిరీస్ తర్వాత ఈ ఇద్దరూ ఆటకు పూర్తిగా వీడ్కోలు పలుకనున్నారని గుసగుసలు వినిపిస్తున్నాయి. వన్డే ప్రపంచకప్ (2027) వరకూ కొనసాగాలని వీరు భావిస్తున్నా బీసీసీఐ మాత్రం ఆ అవకాశం లేకుండా చేస్తున్నదని సమాచారం. వన్డే వరల్డ్ కప్ నాటికి ఫామ్‌ను కొనసాగిస్తూ, ఫిట్‌నెస్‌ను కాపాడుకోవడం ఈ ఇద్దరి ముందున్న ప్రధాన సవాల్ కాగా.. అంతకంటే ముందే ఆసీస్‌తో జరిగే వన్డే సిరీస్ తర్వాత దేశవాళీల్లోనూ ఆడాలని ఈ ఇద్దరికీ షరతు విధించినట్టు బోర్డు వర్గాల వినికిడి. డిసెంబర్‌లో విజయ్ హజారే ట్రోఫీ జరగాల్సి ఉంది. ఈ టోర్నీలో ఆడితేనే 'రోకో' భవిష్యత్తుకు గ్రీన్ సిగ్నల్ లభించనున్నట్టు సమాచారం. మరి ఈ దిగ్గజాలు దేశవాళీ ఆడతారా? లేదా? అన్నది ఆసక్తికరం!

**తొందరేం లేదు..**

రోకోపై వస్తున్న వార్తలపై బీసీసీఐ ప్రతినిధి ఒకరు స్పందిస్తూ.. 'ఒకవేళ వాళ్ల మనసులో ఏముందో బోర్డుకు (ఇంగ్లండ్‌తో టెస్టు సిరీస్ ముందు చెప్పినట్టు) చెప్పాలి. ప్రస్తుతానికి భారత జట్టు దృక్కోణంలో టీమ్‌ఇండియా దృష్టంతా వచ్చే ఏడాది జరుగబోయే టీ20 ప్రపంచకప్ మీదే ఉంది. ఇప్పటికిప్పుడైతే మేం ఆసియా కప్ మీద దృష్టి సారించాం' అని తెలిపాడు. ఇప్పటికే ఈ ఇద్దరినీ టెస్టు జట్టులోంచి బీసీసీఐ బలవంతంగా పంపించందన్న అపవాదును మూటగట్టుకున్న బోర్డు.. వన్డే కెరీర్‌ల విషయంలోనూ ఇలాగే వ్యవహరిస్తుందా? ఒకవేళ అలా చేస్తె వారి అభిమానుల ఆగ్రహాన్ని బీసీసీఐ చవిచూడక తప్పదని బోర్డు భావిస్తున్నది. మరి రోకో విషయంలో ఏం జరుగుతుందో తెలియాలంటే మరికొద్దిరోజులు వేచి చూడక తప్పదు.

## అర్జున్‌కు తొలి ఓటమి



**చెన్నై:** చెన్నై చెస్ గ్రాండ్‌మాస్టర్స్ టైటిల్ రేసులో ఉన్న తెలంగాణ తేజం అర్జున్ ఇరిగేసికి ఈ టోర్నీ నాలుగో రౌండ్‌లో షాక్ తగిలింది. వరుస విజయాలతో రెండో స్థానంలో ఉన్న అర్జున్‌కు నాలుగో రౌండ్‌లో భారత్‌కే చెందిన నిహాల్ సారిన్ చేతిలో ఓటమి ఎదురైంది. ఆదివారం ఇక్కడ జరిగిన నాలుగో రౌండ్‌లో తెల్లపావులతో ఆడిన నిహాల్.. 70 ఎత్తుల్లో అర్జున్‌పై విజయం సాధించాడు. గత రెండు మ్యాచ్‌లలో అపజయం పాలైన నిహాల్‌కు ఈ టోర్నీలో ఇదే తొలి విజయం. ఇదిలాఉండగా జర్మనీకి చెందిన విన్సెంట్ కెమర్.. నాలుగో గేమ్‌ను డ్రా చేసుకుని 3.5 పాయింట్లతో అగ్రస్థానంలో కొనసాగుతున్నాడు. 2.5 పాయింట్లతో అర్జున్ రెండో స్థానంలో ఉన్నాడు.

## ఆసీస్ ఘన విజయం

### తొలి వన్డేలో సౌతాఫ్రికాపై గెలుపు



డార్విన్ : దక్షిణాఫ్రికా పర్యటనను ఆస్ట్రేలియా విజయంతో ఆరంభించింది. మూడు మ్యాచ్‌ల టీ20 సిరీస్‌లో భాగంగా డార్విన్‌లోని మర్రార క్రికెట్ గ్రౌండ్‌లో ఇరుజట్ల మధ్య జరిగిన తొలి టీ20లో ఆసీస్.. 17 పరుగుల తేడాతో సౌతాఫ్రికాపై ఉత్కంఠ విజయం సాధించింది. మ్యాచ్‌లో మొదట టాస్ ఓడి బ్యాటింగ్‌కు వచ్చిన కంగారూలు.. 20 ఓవర్లలో 178 రన్స్‌కు ఆలౌట్ అయ్యారు. 7.4 ఓవర్లలో 75 పరుగులకే 6 వికెట్లు కోల్పోయిన దశలో క్రీజులోకి వచ్చిన టిమ్ డేవిడ్ (52 బంతుల్లో 83, 4 ఫోర్లు, 8 సిక్సర్లు), కామెరూన్ గ్రీన్ (13 బంతుల్లో 35, 4 ఫోర్లు, 3 సిక్సర్లు) వీరవిహారం చేసి సఫారీల బౌలింగ్‌ను చీల్చి చెండాడారు. దక్షిణాఫ్రికా బౌలర్లలో ఎంఫక (4/20), రబాడా (2/29) రాణించారు. అనంతరం ఛేదనలో సఫారీలు.. విజయానికి దగ్గరగా వచ్చినా నిర్ణీత ఓవర్లలో 161/9 వద్దే ఆగిపోయారు. ఓపెనర్ రియాన్ రికెల్టన్ (55 బంతుల్లో 71, 7 ఫోర్లు, 1 సిక్స్), ట్రిస్టన్ స్టబ్స్ (37) పోరాడారు. ఆఖరి ఓవర్లో ఆతిథ్య జట్టు విజయానికి 21 పరుగుల అవసరమున్న దశలో డ్వార్షియస్ వేసిన చివరి ఓవర్లో రెండో బంతికి రికెల్టన్ భారీ షాట్ ఆడినా లాంగాన్ వద్ద మ్యాక్స్‌వెల్ కండ్లు చెదిరే క్యాచ్ అందుకోవడంతో సఫారీల ఆశలు అడియాసలయ్యాయి. ఆసీస్ బౌలర్లలో డ్వార్షియస్ (3/26), హాజిల్‌వుడ్ (3/27) ఆతిథ్య జట్టు బ్యాటర్లను కట్టడిచేశారు. పొట్టి ఫార్మాట్‌లో ఆసీస్‌కు ఇది వరుసగా 9వ విజయం కావడం విశేషం.

## నిషా, ముస్కాన్, రాహుల్‌కు స్వర్ణాలు..

### అండర్-19 కేటగిరీలో 14 పతకాలు



బ్యాంకాక్ : భారీ బృందంతో బ్యాంకాక్‌లో జరుగుతున్న ఆసియా అండర్ 19, 22 బాక్సింగ్ చాంపియన్‌షిప్స్‌నకు వెళ్లిన భారత్‌కు పతకాల పంట పండుతున్నది. ఆదివారం జరిగిన అండర్-19 విభాగంలో పలువురు బాక్సర్లు పతకాల రేసులో ఉండగా మహిళల కేటగిరీలో నిషా, ముస్కాన్ పసిడి పంచ్‌లు విసరగా మరో ఐదుగురు రజతాలు, ఇద్దరు కాంస్య పతకాలు సొంతం చేసుకున్నారు. పురుషుల కేటగిరీలో రాహుల్ స్వర్ణం నెగ్గాడు. మహిళల 54 కిలోల ఫైనల్‌లో నిషా.. 4-1తో చైనా బాక్సర్ సిరుయి యాంగ్‌ను చిత్తు చేసింది.

మరో ఫైనల్‌లో ముస్కాన్ (57 కిలోలు).. 3-2తో అయజాన్ ఎర్మెక్ (కజకిస్థాన్)ను ఓడించి దేశానికి రెండో స్వర్ణాన్ని అందించింది. ఇక పురుషుల 75 కిలోల ఫైనల్‌లో రాహుల్.. 4-1తో ముహమ్మదియాన్ యకుబ్బెవెక్ (ఉజ్బెకిస్థాన్)ను మట్టికరిపించి ముచ్చటగా మూడో పసిడిని సాధించాడు. మొత్తంగా అండర్-19 విభాగంలో భారత్ 14 పతకాలు సాధించడం గమనార్హం. అండర్-22 విభాగంలోనూ భారత్ 13 పతకాలు ఖాయం చేసుకోగా సోమవారం నుంచి అందుకు సంబంధించిన ఫైనల్ మ్యాచ్‌లు జరుగనున్నాయి.


## రమేశ్‌కు కాంస్యం

### సర్ఫింగ్‌లో కొత్త చరిత్ర



**మహాబలిపురం:** భారత సర్ఫింగ్ క్రీడలో సరికొత్త చరిత్రను లిఖిస్తూ యువ సర్ఫర్ రమేశ్ బుదిహాల్ సంచలనం సృష్టించాడు. మహాబలిపురం (తమిళనాడు)లో జరిగిన ఏషియన్ సర్ఫింగ్ చాంపియన్‌షిప్స్ -2025లో రమేశ్ కాంస్యం సాధించి సత్తాచాటాడు. ఈ ఈవెంట్‌లో భారత్ తరఫున ఇదే తొలి పతకం కావడం విశేషం. శనివారం జరిగిన పోటీల్లో ఫైనల్ చేరి ఆ రికార్డు సాధించిన తొలి భారతీయుడిగా ఘనత సాధించిన అతడు.. తుది పోరులో ఏకంగా పతకం సాధించి అందర్నీ ఆనందంలో ముంచెత్తాడు. ఆదివారం ఇక్కడ జరిగిన ఫైనల్‌లో నలుగురు సర్ఫర్లు హోరాహోరీగా తలపడగా రమేశ్.. 12.60 పాయింట్లు స్కోరు చేసి మూడో స్థానంతో కాంస్యాన్ని సొంతం చేసుకున్నాడు. కొరియా సర్ఫర్ కనోవ హీజా (15.17 పాయింట్లు) అగ్రస్థానంతో స్వర్ణాన్ని గెలుచుకోగా పజర్ అరియానా (ఇండోనేషియా.. 14.57 పాయింట్లు) రజతం గెలిచాడు.

ఇండోనేషియాకే చెందిన మెగా అర్టానా (9.97) నాలుగో స్థానంతో సరిపెట్టుకున్నాడు. దూసుకొస్తున్న నీటి అలలపై తనదైన విన్యాసాలతో చెలరేగిన బుదిహాల్.. ఆరంభంలోనే 6.17 పాయింట్లు స్కోరు చేసి ఫస్ట్ వేవ్స్ ముగిసేటప్పటికీ రెండో స్థానంలో ఉన్నాడు. కానీ కనోవ, పజర్ తర్వాత పుంజుకుని తొలి రెండు స్థానాల్లోకి దూసుకొచ్చారు. పతకం గెలవాలంటే తప్పక సత్తాచాటాల్సిన 'డైయింగ్ మూమెంట్స్'లో 6.43 పాయింట్లు స్కోరు చేసిన రమేశ్.. మూడో స్థానాన్ని దక్కించుకున్నాడు. పతకం గెలిచిన అనంతరం అతడు మాట్లాడుతూ.. 'ఇది మా అందరికీ గర్వకారణం. నేను మా జట్టు, దేశం కోసం నా శక్తిమేర ప్రయత్నించాను. పతకం గెలిచినందుకు సంతోషంగా ఉంది. ఇక్కడికి వచ్చి మాకు మద్దతుగా నిలిచినవారందరికీ కృతజ్ఞతలు' అని తెలిపాడు.



## క్రికెట్ నాకు రెండో అవకాశమిచ్చింది..

## నేను విఫలమయ్యాను..!

ఇంగ్లండ్ పర్యటనలో సంచలన ప్రదర్శనతో భారత జట్టు సిరీస్ సమం చేసింది. టాపార్డర్, మిడిలార్డర్, బౌలింగ్ యూనిట్.. ఒక్కో మ్యాచ్‌లో ఇరగదీయడంతో టీమిండియా చరిత్ర లిఖించింది. జట్టులోని అందరి ఆట సంతృప్తికరంగానే ఉన్నా కరుణ్ నాయర్ మాత్రం దారుణంగా విఫలమయ్యాడనే చెప్పాలి. నాలుగు మ్యాచుల్లో ఒకే ఒక అర్ధ శతకం బాదిన అతడు అవకాశాలను అందిపుచ్చుకోలేకపోయాడు. క్రిక్‌ఇన్ఫోతో మాట్లాడుతూ.. ఇదే విషయాన్ని కరుణ్ సైతం అంగీకరించాడు.

'అవును.. నేను ఇంగ్లండ్ పర్యటనలో విఫలమయ్యాను. ఓవల్ టెస్టులో అర్ధ శతకం బాదాను. కానీ, దాన్ని సెంచరీగా మలచలేకపోయినందుకు చాలా నిరాశ చెందాను. అయితే.. ఆదిలోనే రెండు వికెట్లతో కష్టాల్లో పడిన జట్టును పటిష్ట స్థితిలో నిలిపేందుకు నా ఇన్నింగ్స్ ఎంతో ఉపయోగపడింది. గతంలో నేను ఇక్కడ గొప్పగా ఆడాను. కౌంటీల్లో సర్రే జట్టుపై 150 రన్స్ బాదాను. అందుకు నేను భారీ స్కోర్ చేస్తానని నమ్మాను. కానీ.. శతకం కొట్టలేకపోయాను. ఇకపై అవకాశం రావాలేగానీ భారీ స్కోర్లుగా మలుస్తానని నమ్మకంతో ఉన్నాను' అని కరుణ్ వెల్లడించాడు.

ప్రతి అక్షరం - ప్రజల కోసం
రోమింగ్ న్యూస్
తెలుగు దినపత్రిక
Roaming News



# ఆయన ఆశీస్సులు ఉన్నంత వరకు నన్నెవరూ ఆపలేరు: ఎన్టీఆర్


తన తాత, దివంగత నందమూరి తారక రామారావు ఆశీస్సులు ఉన్నంత వరకు తనను ఎవరూ ఆపలేరని ప్రముఖ కథానాయకుడు ఎన్టీఆర్ ధీమా వ్యక్తం చేశారు. ఆయన కథానాయకుడిగా నటించిన 'వార్ 2' సినిమా ప్రీ-రిలీజ్ వేడుక హైదరాబాద్‌లో ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా ఎన్టీఆర్ మాట్లాడుతూ తన సినీ ప్రయాణం, సినిమాకు సంబంధించిన పలు ఆసక్తికర విషయాలను పంచుకున్నారు. "వార్ 2' సినిమా చేయడానికి కథ ప్రధాన కారణం కాదు. నిర్మాత ఆదిత్య చోప్రా గారు'నువ్వు ఈ సినిమా చేయాలి, నీ అభిమానులు గర్వపడేలా తీస్తాను' అని నాకు మాట ఇచ్చారు. కేవలం ఆ మాటను నమ్మి ఈ ప్రాజెక్ట్‌లో భాగమయ్యాను" అని ఎన్టీఆర్ స్పష్టం చేశారు. ఈ సినిమాను అద్భుతంగా తీర్చిదిద్దిన దర్శకుడు అయాన్ ముఖర్జీకి, యశ్‌రాజ్ ఫిల్మ్స్‌కు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. సహనటుడు హృతిక్ రోషన్‌పై ఎన్టీఆర్ ప్రశంసల వర్షం కురిపించారు. "భారత్‌లోనే గొప్ప నటుడు, డ్యాన్సర్ హృతిక్ రోషన్. 25 ఏళ్ల క్రితం 'కహోనా ప్యార్ హై'లో ఆయన డ్యాన్స్ చూసి మంత్రముగ్ధుడినయ్యాను. అలాంటి వ్యక్తితో కలిసి డ్యాన్స్ చేయడం నా అదృష్టంగా భావిస్తున్నాను" అని అన్నారు. ఇది తన హిందీ సినిమా మాత్రమే కాదని, హృతిక్ చేస్తున్న తెలుగు సినిమా కూడా అని ఎన్టీఆర్ పేర్కొన్నారు. తన 25 ఏళ్ల సినీ ప్రయాణాన్ని గుర్తు చేసుకుంటూ ఎన్టీఆర్ భావోద్వేగానికి గురయ్యారు. "రామోజీరావు గారు నన్ను పరిచయం చేసినప్పుడు నా పక్కన అమ్మ, నాన్న తప్ప ఎవరూ లేరు. అప్పుడు నన్ను కలిసిన మొదటి అభిమాని మూజీబ్. అక్కడి నుంచి మొదలైన ప్రయాణంలో ఇంతమంది అభిమానుల ప్రేమను పొందడం నా అదృష్టం. నన్ను నిరంతరం ప్రోత్సహించిన నాన్న హరికృష్ణ, అమ్మ షాలినితో పాటు దర్శకనిర్మాతలకు శిరస్సు వంచి నమస్కరిస్తున్నాను" అని తెలిపారు. యశ్‌రాజ్ ఫిల్మ్స్ స్పై యూనివర్స్‌లో భాగంగా వస్తున్న ఈ యాక్షన్ థ్రిల్లర్‌లో కియారా అద్వాణీ కథానాయికగా నటిస్తున్నారు. ఈ చిత్రం హిందీ, తెలుగు, తమిళ భాషల్లో ఆగస్టు 14న ప్రేక్షకుల ముందుకు రానుంది.

# టోన్డ్ అందాలతో గుబులు పుట్టించిన మలైకా

మలైకా అరోరా పరిచయం అవసరం లేదు. పవన్ కల్యాణ్ గబ్బర్ సింగ్ లో -కెవ్వు కేక-సాంగ్ తో అలరించిన ఈ బ్యూటీ ఐటమ్ భామగా బాలీవుడ్ లోను ఫేమస్. ముఖ్యంగా సల్మాన్ సోదరుడు ఆర్బాజ్ ఖాన్ నుంచి విడిపోయాక యువహీరో అర్జున్ కపూర్ తో ప్రేమాయణం సాగించిన మలైకా నిరంతరం వార్తల్లో నిలిచింది. ప్రస్తుతం అర్జున్ నుంచి బ్రేకప్ అయిన మలైకా ఒంటరిగా ఉంది. ఇటీవల పూర్తిగా తన కెరీర్ పైనే ఫోకస్ చేసింది.


కొద్దిరోజుల క్రితం కుమారుడు అర్హాన్ ఖాన్ తో కలిసి విదేశీ విహార యాత్ర నుంచి ఫోటోలు, వీడియోలను షేర్ చేసింది మలైకా. ఈ యాత్రలోను మలైకా ఎక్కడా తగ్గలేదు. వరుసగా బికినీ ఫోటోలను షేర్ చేసి ఆశ్చర్యపరిచింది. మలైకా బీచ్ షికార్లు ఎల్లపుడూ చర్చగా మారుతున్నాయి. తాజాగా ముంబైలో గౌరవ్ గుప్తా బ్రైడల్ కాంటూర్ కలెక్షన్ లాంచ్ ఈవెంట్‌లో మలైకా అరోరా గుబులు రేపే రూపంతో కవ్వించింది. ఏజ్ లెస్ బ్యూటీకి 50 వయసు అంటే నమ్మశక్యం కాదు. వైట్ హాఫ్ షోల్డర్ కటౌట్ గౌన్ లో మలైకా దివ్యమైన రూపం యువహృదయాలను కదిలించింది. ముఖ్యంగా మలైకా టోన్డ్ దేహశిరులు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. వేదిక ఏదైనా కచ్చితంగా మలైకా ఆ వేదికకు కేంద్రక ఆకర్షణగా మారుతోంది. ఇప్పుడు కూడా తన దివ్యమైన రూపంతో మతులు చెడగొట్టింది. ప్రస్తుతం ఈ స్పెషల్ ఫోటోషూట్ ఇంటర్నెట్ లో వైరల్ గా మారుతోంది. కెరీర్ మ్యాటర్ కి వస్తే..మలైకా అరోరా ఇటీవల బుల్లితెరపై రియాలిటీ షోల జడ్జిగా కొనసాగుతోంది. ముఖ్యంగా డ్యాన్స్ రియాలిటీ షోల జడ్జిగా బాగానే ఆర్జిస్తోంది. మరోవైపు ముంబైలో ఫ్యాషన్ ఈవెంట్లలోను మలైకా షో స్టాపర్ గా నిలుస్తోంది. సెలబ్రిటీ ఈవెంట్లు, ఫంక్షన్లలో మలైకా స్టన్నర్ గా నిలుస్తోంది.





# బీచ్‌లో బికినీతో హీట్ పుట్టిస్తున్న దృశ్యం పాప..

దృశ్యం 2013లో మోహన్ లాల్, మీనా, ఆశా శరత్, సిద్ధిక్ తదితరులు కీలక పాత్రలు పోషించిన చిత్రం 'దృశ్యం'. మలయాళంలో సంచలనం సృష్టించిన ఈ సినిమాని తెలుగుతో పాటు హిందీలో కూడా రీమేక్ చేశారు. అలా 2014లో సురేష్ ప్రొడక్షన్స్, వైడ్ యాంగిల్ క్రియేషన్స్, రాజ్ కుమార్ థియేటర్స్ ప్రైవేట్ లిమిటెడ్ సంయుక్తంగా దృశ్యం సినిమాను రీమేక్ చేశారు. ఫ్యామిలీ థ్రిల్లర్ నేపథ్యంలో వచ్చిన ఈ సినిమాలో మీనా , వెంకటేష్ జంటగా నటించగా.. నదియా, నరేష్, ఎస్తర్ అనిల్, కృతిక జయకుమారి , చైతన్య కృష్ణ, సమీర్, రవికాలే , సప్తగిరి, రోషన్ బషీర్, చలపతిరావు తదితరులు కీలకపాత్రలు పోషించారు. ఇక ఈ చిత్రానికి 1980లో నటిగా ఒక వెలుగు వెలిగిన శ్రీప్రియ దర్శకత్వం వహించింది. ఇకపోతే ఈ సినిమాలో వెంకటేష్ కూతురుగా నటించిన ఎస్తర్ అనిల్ తన అద్భుతమైన నటనతో మెప్పించిన విషయం తెలిసిందే. ప్రస్తుతం ఈమె వయసు 23 ఏళు ్ల.. ఈమె అందాల ప్రదర్శన చూసి అందరూ ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు . దృశ్యం సినిమాలో అమాయకంగా కనిపించిన అమ్మాయి ఏంటి ఇలా మారిపోయింది అంటూ కామెంట్లు చేస్తున్నారు . ఈమధ్య నిత్యం సోషల్ మీడియాలో యాక్టివ్ గా ఉంటూ గ్లామర్ ఫోటోలతో అలరించే ఈమె.. తాజాగా బికినీ అందాలతో ఆడియన్స్ ను ఆకట్టుకునే ప్రయత్నం చేసింది. ప్రస్తుతం ఈమె క్రోయేషియాలోనీ ఒక ద్వీపం అయిన యూరో కి వెకేషన్ కి వెళ్ళింది. అక్కడి నుండి కొన్ని ఫోటోలను సోషల్ మీడియా వేదికగా పంచుకుంది. అందులో బ్లాక్ బికినీ ధరించి, సరోంగ్ తో తన అందాలను కప్పివేసింది. మరొక ఫోటోలో అందాలు మొత్తం బయట పెట్టేస్తూ సరదాగా ఫోటోలకు ఫోజులిచ్చింది. ఇక ప్రస్తుతం ఎస్తర్ అనిల్ బికినీ ఫోటోలు సోషల్ మీడియాలో హీట్ పుట్టిస్తున్నాయి. ఈ అమ్మడిని చూసి పలువురు పలురకాల కామెంట్లు చేస్తూ ఉండడం గమనార్హం.



# ఉస్తాద్ భగత్ సింగ్.. స్పీడ్ పెంచిన పవర్ స్టార్ టీమ్

పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ ప్రస్తుతం డిప్యూటీ సీఎంగా అత్యున్నత బాధ్యతలో కొనసాగుతున్నప్పటికి సమయం దొరికినప్పుడల్లా సినిమాలకూ సమయం కేటాయిస్తున్నారు. అందులో భాగంగా ఆయన నటిస్తున్న 'ఉస్తాద్ భగత్ సింగ్' చిత్రానికి సంబంధించిన పనులు వేగంగా సాగుతున్నాయి. దర్శకుడు హరీష్ శంకర్ ఈ ప్రాజెక్ట్‌ను పవర్ ఫుల్ మాస్ ఎంటర్‌టైనర్‌గా తీర్చిదిద్దుతున్నారు. ఈ సినిమా కు సంబంధించిన క్లైమాక్స్‌తో పాటు ఒక స్పెషల్ సాంగ్ షూటింగ్ ఇటీవలే పూర్తయింది. లేటెస్ట్ గా చిత్రబృందం ఒక ఆసక్తికరమైన అప్‌డేట్‌ను షేర్ చేసింది. జూలై 26 తేదీతో ఉన్న క్లాప్‌బోర్డ్ ఫోటోను రిలీజ్ చేస్తూ, ఎడిటింగ్ వర్క్ ఫుల్ స్వింగ్‌లో జరుగుతోందని ప్రకటించారు. ఈ స్టిల్ పవన్ క్లైమాక్స్ సన్నివేశాల సమయంలో తీసింది. అందులో పవన్ లుక్‌ను పూర్తిగా రివీల్ చేయకపోవడం ఫ్యాన్స్‌లో మరింత ఆసక్తిని పెంచుతోంది. ఈ సినిమాలో శ్రీలీల, రాశీ ఖన్నా హీరోయిన్లుగా నటిస్తున్నారు. పవన్, శ్రీలీలపై చిత్రీకరించిన పాట ఇప్పటికే బృందానికి ప్రత్యేకంగా నచ్చిందని టాక్. భారీ బడ్జెట్‌తో మైత్రీ మూవీ మేకర్స్ నిర్మిస్తున్న ఈ ప్రాజెక్ట్‌లో మాస్, యాక్షన్, ఎంటర్‌టైన్‌మెంట్ అన్ని అంశాలూ ఉంటాయని టీమ్ నమ్మకంగా చెబుతోంది. సంగీతం దేవి శ్రీ ప్రసాద్ అందిస్తుండటంతో పాటలపై కూడా అంచనాలు ఎక్కువగా ఉన్నాయి. ప్రస్తుతం షూటింగ్ దాదాపు పూర్తికావస్తోంది. సెప్టెంబర్‌కి ముందు మొత్తం చిత్రీకరణను పూర్తిచేయాలని మేకర్స్ ప్లాన్ చేస్తున్నారు. ఆ తర్వాత ప్రమోషన్లను ఆగ్రెసివ్‌గా ప్రారంభించనున్నారు. ఈ సినిమా పవన్‌కు మాస్ మార్కెట్‌లో మరోసారి బాక్సాఫీస్ దూకుడు తెచ్చిపెడుతుందన్న నమ్మకం అభిమానుల్లో ఉంది. 'గబ్బర్ సింగ్' తరహా ఎనర్జీ, పవన్ మార్క్ స్టైల్, హరీష్ శంకర్ పంచ్ డైలాగ్స్ కలిసొచ్చేలా ఈ ప్రాజెక్ట్‌ను తయారు చేస్తున్నారని సమాచారం. ఎడిటింగ్ రూమ్ నుంచి వస్తున్న ఫీడ్‌బ్యాక్ కూడా చాలా పాజిటివ్‌గా ఉందట. ఇప్పుడు పవర్ స్టార్ అభిమానులంతా థియేటర్లలో ఈ మాస్ ఫీస్ట్ కోసం రోజులు లెక్కపెడుతున్నారు. ఇక నెక్ట్స్ పవన్ OG కూడా లైన్ లో ఉన్న విషయం తెలిసిందే.

Printed, published and owened by GOTTIPARTHI MADHURI, printed at MADHURI OFFSET PRINTERS H.NO 3-133, BC colony yadagirigutta, dist : Yadadri Buvanagiri pin : 508115, Ts Publictions at Madhuri publications. Editor : GOTTIPARTHI BHASKER. RNA TELTEL /2021/80986